# కాస్మోలో జోరుగా సాగుతున్న వాలీబాల్ పోటీలు





**భీమవరం, ప్రభ న్యూస్ :** స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ లో జరుగుతున్న 31 వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు గురువారం జోరుగా సాగుతున్నాయి. మెన్ విభాగంలో పంజాబ్ జట్టు కర్ణాటక జట్టులు పోటీ పడగా పంజాబ్ జట్టు విజయం సాధించింది. సర్వీసెస్ జట్టు ఇండియన్ రైల్వే జట్టులు తలపడగా చివరకు సర్వీసెస్ జట్టు విజయం సాధించింది. కేరళ జట్టు తమిళ నాడు జట్టులు పోటీ పడగా కేరళ జట్టు విజయం సాధించింది. ఎస్ ఎస్ బి జట్టు హర్యానా జట్టులు పోటీ పడగా ఎస్ ఎస్ బి జట్టు విజయం సాధించింది. ఉమెన్ విభాగంలో ఇండియన్ రైల్వే ఆంధ్ర ప్రదేశ్ జట్టులు తలపడగా చివరకు ఇండియన్ రైల్వే జట్టు విజయం సాధించింది. కేరళ జట్టు తమిళనాడు జట్టులు పోటీ పడగా కేరళ జట్టు విజయం సాధించింది.

# నువ్వా.. నేనా

- హోరాహోరీగా ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు
- కేరళ, సర్వీసెస్, రైల్వేస్ జట్ల ముందంజ



హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

భీమవరం :

భీమవరం పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో క్రీడాకారులు హోరాహోరీ తలపడుతున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 14 జట్లు పాల్గొంటున్న ఈ పోటీలను తిలకించడానికి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేయడంతో క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో చేరి పోటీలను తిలకిస్తున్నారు. గురువారం సర్వీసెస్–హర్యానా జట్ల మధ్య పోటీల ప్రారంభం సందర్భంగా క్రీడాకారులను భీమవరం డీఎన్నార్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు పరిచయం చేసుకున్నారు. పురుషుల విభాగంలో సర్వీసెస్–హర్యానా మధ్య జరిగిన పోటీలో 25–20, 20–25, 25–19, 15–25, 15–10, స్కోరుతో సర్వీసెస్ జట్టు విజయం సాధించింది. ఐదు సెట్ల పోటీలో రెండు సెట్లను హర్యానా జట్టు గెలుచుకోగా మూడు సెట్లను సర్వీసెస్ జట్టు గెలుచుకుని విజయం సాధించింది. కేరళ, తమిళనాడు మధ్య జరిగిన పోటీల్లో 25–19, 25–20, 25–20 స్కోరుతో కేరళ జట్టు ఏకపక్షంగా విజయం సాధించింది. మహిళా విభాగంలో కేరళ–తమిళనాడు మధ్య జరిగిన పోటీల్లో 25–17, 25–20, 25–20 స్కోరుతో కేరళ జట్టు విజయం సాధించగా ఇండియన్ రైల్వేస్, ఆంధ్రప్రదేశ్ మధ్య జరిగిన పోటీల్లో 25–12, 25–06, 25–07 స్కోరుతో ఇండియన్ రైల్వేస్ జట్టు సునాయాసంగా విజయం సాధించింది. పోటీలను ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డీవీ సుబ్బరాజు, సెక్రటరీ జి.సత్యవర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.నారాయణరాజు తదితరులు పర్యవేక్షించారు.



మహిళల విభాగంలో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణిలు








క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎన్నార్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు, పురుషుల విభాగంలో తలపడుతున్న క్రీడాకారులు

*Tamil Nadu and Karnataka players in action during 31st Federation Cup Volleyball Championship in Bhimavaram, Andhra Pradesh*




## The results

**Men :** Punjab Bt Karnataka, 25-21, 25-19, 18-25, 21-25, 15-09. Services Bt Indian Railways, 26-24, 20-25, 22-25, 25-21, 15-13. Kerala Bt TN, 25-19, 25-20, 25-20. SSB Bt Haryana, 25-20, 20-25, 25-19, 15-25, 15-10. Railways Bt Universities, 25-20, 26-24, 25-16.

**Women:** Railways Bt AP, 25-12, 25-06, 25-07. Kerala Bt TN, 25-17, 25-20, 25-20.

THE HANS INDIA Fri, 16 March 2018
epaper.thehansindia.com//c/27068486





గురువారం జరిగిన పోటీల్లో తలపడుతున్న మహిళల జట్లు, హరియాణా, సర్వీసెస్ పురుషుల జట్లు

# ఆసక్తికరంగా ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు

**భీమవరం స్పోర్ట్స్, మార్చి 15 :** భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో జరుగుతున్న ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ 2018 పోటీలు ఐదో రోజు గురువారం ఆసక్తికరంగా జరిగాయి. లీగ్ దశ పోటీలు శుక్రవారంతో ముగియడంతో టీమ్ విజయం సాధించడం కీలకంగా మారింది. పోటీలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో ప్రేక్షకులు వస్తున్నారు.



తమిళనాడు, కర్ణాటక జట్ల మధ్య హోరాహోరీ పోరు

**స్కోర్ వివరాలు..**

**పురుషుల విభాగం:** కేరళ, తమిళనాడుపై 3-0 స్కోర్‌తో విజయం సాధించింది. సర్వీసెస్ జట్టు హరియాణాపై 3-2 స్కోర్‌తో విజయం సా ధించింది. అనంతరం తమిళనాడు, కర్ణాటక మధ్య హోరా హోరీ పోరులో తమిళనాడు 3-2 తేడాతో గెలిచింది. ఇండియన్ యూనివర్సిటీ జట్టుపై రైల్వేస్ జట్టు 3-0తో విజయం సాధించింది.

**మహిళల విభాగం:** కేరళజట్టు తమిళనాడు జట్టుపై 3-0 స్కోర్‌తో విజయం సాధించింది.

# నువ్వా.. నేనా.. హోరాహోరీగా ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు (15/03/18)

Posted on 15 Mar, 2018 in General | 0 Comments




**భీమవరం డాట్ కామ్, న్యూస్ డెస్క్ (15/03/18.. 04.30pm)**

భీమవరం కాస్మో క్లబ్ ఆవరణలో ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఒకరికొకరూ పోటీపడుతో వారి ప్రతిభ చాటుకుంటున్నారు. గురువారం తమిళనాడు - కర్ణాటక మ్యాచ్ లను డిఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని కూడా క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని అన్నారు. జాతీయ స్థాయిలో పోటీలు మన ప్రాంతంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పురుషుల విభాగంలో పంజాబ్ జట్టు - కర్ణాటక (25-21, 25-19, 18-25, 21-25, 15-09) పై గెలుపొందింది. సర్వీసెస్ జట్టు - ఇండియన్ రైల్వేస్ (26-24, 20-25, 22-25, 25-21, 15-13) జట్టు పై విజయం సాధించింది. కేరళ జట్టు - తమిళనాడు (25-19, 25-20, 25-20) జట్టుపై గెలుపొందింది. ఎస్ఎస్ బి జట్టు - హర్యానా జట్టు (25-20, 20-25, 25-19, 15-25, 15-10) పై విజయం సాధించింది.

మహిళల విభాగంలో ఇండియన్ రైల్వేస్ జట్టు- ఆంధ్రప్రదేశ్ (25-12, 25-06, 25-07) పై గెలుపొందింది. కేరళ - తమినాల్లు జట్టు (25-17, 25-20, 25-20) పై విజయం సాధించారు. ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారుడికి రూ.5 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కాస్మో పాలిటన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రాము, తటవర్తి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి అల్లూరి పద్మరాజు, జిల్లా సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాసరాజు (డీఎస్), నారాయణరాజు పాల్గొన్నారు.



# క్షణం క్షణం.. ఉత్కంఠ



హోరాహోరీగా తలపడుతున్న పురుషుల వాలీబాల్ క్రీడాకారులు

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరంలో కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో కొద్ది రోజులుగా జరుగుతున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. దేశంలోనే అత్యుత్తమ వాలీబాల్ జట్లు నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్నాయి. ఎవరికి వారే విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ అసోషియేషన్ ప్రతినిధులు దాట్ల శ్రీనివాసరాజు (డీఎస్), నారాయణరాజు, కాస్మో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రాము, తటవర్తి కృష్ణమూర్తి, అల్లూరి పద్మరాజు, శ్రీధర్‌రాజు, వేగేశ్న రామకృష్ణంరాజు తదితరులు పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

## విజేతల వివరాలు

పురుషుల విభాగంలో పంజాబ్ జట్టు కర్ణాటకపై, సర్వీసెస్ జట్టు ఇండియన్ రైల్వేస్‌పై గెలుపొందింది. కేరళ జట్టు తమిళనాడుపై, ఎస్ఎస్‌బీ జట్టు హరియాణాపై గెలుపొందింది. మహిళల విభాగంలో ఇండియన్ రైల్వేస్ జట్టు ఆంధ్రప్రదేశ్‌పై, కేరళ జట్టు తమిళనాడుపై విజయం సాధించింది.



నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న క్రీడాకారిణిలు

# Services recoups, beats Haryana

## TN holds on despite a spirited fightback by Karnataka

**FEDERATION CUP**

A. JOSEPH ANTONY
BHIMAVARAM

Services set off to a sound start, lost the plot along the way but recouped to win 25-20, 20-25, 25-19, 15-25, 15-10 over Haryana in a Federation Cup volleyball men's group B match at the Cosmopolitan Club court on Thursday.

Fasil towered like a rock as central blocker even while southpaw Naveen Kumar packed a punch in his serves, squeezing out free balls from across the net, which the attackers pounded with alacrity.

Sivarajan S.R. and Niyaz Abdul Salam were underutilised, as was Aman Kumar for Haryana. The former duo made its presence felt in the concluding set though. Services raised the bar even when fielding virtually its second string.

After conceding two sets, down 23-24 in the fourth and teetering on the brink of defeat, Karnataka sprang back 27-25, forcing a decider on Tamil Nadu in their Group A men's match.



Manu of Services spikes during the match against Haryana. ▪SPECIAL ARRANGEMENT

The former failed to make the most of that return, handing Tamil Nadu a 21-25, 27-25, 25-21, 25-27, 15-12 victory. Botched serves, Karnataka's bugbear, came back to haunt it as it gifted away three points, a fifth of the total, in the concluding set.

Tamil Nadu's G.R. Vaishnav, with his pointed spiking down the middle and Surya Prakash, declared best player of the match, kept the scoreboard ticking. Libero B. Midhun Kumar with his acrobatic saves was equally adept with his court coverage.

In the day's last fixture, Indian Railways stopped Association of Indian Universities (AIU) in its tracks 25-20, 25-16, 26-24 in men's group B. The lacunae of serves going long and wide plagued the latter. They were made up for to some extent by its hitters deftly dodging the Railway blockers. The student side's errors, however, cost it the first set 20-25.

They wrested the lead early in the second, through captain T. Sathriyan, Gibin Sebastian and M.A. Abhilash. The railmen restored parity at 19 and 20 and wrapped up the set 26-24. In the third, Railways was in rampaging form.

**The results:**

**Men: Group A:** TN bt Karnataka 21-25, 27-25, 25-21, 25-27, 15-12; Kerala bt TN 25-19, 25-20, 25-20. **Group B:** Services bt Haryana 25-20, 20-25, 25-19, 15-25, 15-10; Railways bt AIU 25-20, 26-24, 25-16.

**Women:** Kerala bt TN 25-17, 25-20, 25-20.

# హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ లో జరుగుతున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు గురువారం హోరాహోరీగా సాగాయి. పురుషుల భాగంలో పంజాబ్, కర్ణాటక జట్లు తలపడ్డాయి. ఈ పోటీలో పంజాబ్ జట్టు విజయం సాధించింది. సర్వీసెస్ జట్టు ఇండియన్ రైల్వే జట్లు తలపడగా చివరకు సర్వీసెస్ జట్టు విజయం సాధించింది. అనంతరం కేరళ, తమిళనాడుకు మధ్య జరిగిన పోటీలో కేరళ జట్టు ఘనవిజయం సాధించింది. ఎస్ఎస్.బి జట్టు హర్యానా జట్లు పోటీపడగా ఎస్ఎస్-బి జట్టు విజయం సాధించింది. మహిళల విభాగంలో ఇండియన్ రైల్వే, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడగా ఇండియన్ రైల్వే జట్టు విజయం సాధించింది. కేరళ, తమిళనాడు మధ్య జరిగిన పోటీలో కేరళ జట్టు విజయం సాధించింది.




హోరాహోరీగా సాగుతున్న వాలీబాల్ పోటీలు



పశ్చిమ గోదావరి
వార్త
శుక్రవారం 16 మార్చి 2018
16 పేజీలు



జాతీయ ఫెడరేషన్‌కప్ టోర్నమెంటు ఐదవ రోజు వాలీబాల్ పోటీల్లో హోరాహోరీ తలపడుతున్న క్రీడాకారులు

# ఉత్కంఠగా జాతీయ ఫెడరేషన్‌కప్ టోర్నమెంటు

## ఐదవ రోజుకు చేరిన భీమవరం కాస్మోక్లబ్‌లో వాలీబాల్ పోటీలు




క్రీడాకారులను అభినందిస్తున్న గాదిరాజు బాబు, నిర్వాహకులు

భీమవరం టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:

జాతీయ 31వ ఫెడరేషన్ కప్ ఛాంపియన్‌షిప్ వాలీబాల్ పోటీలు ఉత్కంఠగా జరుగుతున్నాయి. పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం కాస్మోక్లబ్‌లో జరుగుతున్న వాలీబాల్ పోటీలు 5వ రోజు హోరాహోరీగా జరిగాయి. ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతున్న పోటీలు తిలకించేందుకు క్రీడాభిమానులు తరలివస్తున్నారు. పోటీలను ఆస్వాదించేందుకు నిర్వాహకులు చక్కని ఏర్పాట్లు చేసారు. సీనియర్ టిడిపి నాయకుడు, డియన్ఆర్ కళాశాల కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. క్రీడాకారులతో కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంటు నిర్వహణా కమిటి అధ్యక్షుడు డివి సుబ్బరాజు, కాస్మోక్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, కాస్మో రాజబాబు, సత్యవర్మ, నారాయణరాజు, డియస్ రాజు (డిఎస్)లు పాల్గొన్నారు.

### పోటీల వివరాలు:

మెన్స్ విభాగంలో సర్వీసెస్ జట్టు హర్యానా జట్టుపై 25-20, 20-25, 25-19, 15-25, 15-10 స్కోరుతో విజయం సాధించింది. కర్ణాటక జట్టుపై 21-25, 27-25, 25-21, 25-27, 15-12 స్కోరుతో తమిళనాడు జట్టు విజయం సాధించింది. ఉమెన్స్ విభాగంలో తమిళనాడుపై 25-17, 25-20, 25-10 స్కోరుతో కేరళ జట్టు విజయం సాధించింది. కాగా రాత్రి జరిగిన మ్యాచ్‌లో యూనివర్శిటీస్ జట్టుపై 25-20, 26-24, 25-16 స్కోరుతో రైల్వేస్ జట్టు విజయం సాధించింది.

వార్త

# ఉత్కంఠగా జాతీయ వాలీబాల్ మ్యాచ్‌లు

## ఐదవ రోజు 31వ జాతీయ ఫెడరేషన్ కప్ టోర్నమెంట్

**భీమవరం టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:** జాతీయ 31వ ఫెడరేషన్ కప్ ఛాంపియన్‌షిప్ వాలీబాల్ పోటీలు ఉత్కంఠగా జరుగుతున్నాయి. పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం కాస్మోక్లబ్‌లో జరుగుతున్న వాలీబాల్ పోటీలు 5వ రోజు హోరాహోరీగా జరిగాయి. ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతున్న పోటీలు తిలకించేందుకు క్రీడాభిమానులు తరలివస్తున్నారు. పోటీలను ఆస్వాదించేందుకు నిర్వాహకులు చక్కని ఏర్పాట్లు చేసారు. సీనియర్ టిడిపి నాయకుడు, డియన్ఆర్ కళాశాల కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. క్రీడాకారులతో కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంటు నిర్వహణా కమిటీ అధ్యక్షుడు డివి సుబ్బరాజు, కాస్మోక్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, పాల్గొన్నారు.

పోటీల వివరాలు:

మెన్స్ విభాగంలో సర్వీసెస్ జట్టు హర్యానా జట్టుపై 25-20, 20-25, 25-19, 15-25, 15-10 స్కోరుతో విజయం సాధించింది. కర్ణాటక జట్టుపై 21-25, 27-25, 25-21, 25-27, 15-12 స్కోరుతో తమిళనాడు జట్టు విజయం సాధించింది. ఉమెన్స్ విభాగంలో తమిళనా డుపై 25-17, 25-20, 25-10 స్కోరుతో కేరళ జట్టు విజయం సాధించింది. కాగా రాత్రి జరిగిన మ్యాచ్‌లో యూనివర్శిటీస్ జట్టుపై 25-20, 26-24, 25-16 స్కోరుతో రైల్వేస్ జట్టు విజయం సాధించింది.



హోరాహోరీ తలపడుతున్న తమిళనాడు, కర్ణాటక క్రీడాకారులు

# ఉత్సాహంగా.. ఉత్కంఠగా

- జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు
- నాలుగు మ్యాచ్‌లు నిర్వహణ
- సత్తాచాటిన దక్షిణాది జట్లు



మేము సైతం అంటూ పోటీలను వీక్షిస్తున్న వృద్ధులు




తలపడుతున్న ఇండియన్ యూనివర్సిటీస్, హర్యానా పురుషుల జట్లు




కేరళ, మహారాష్ట్ర మ్యాచ్‌లో తలపడుతున్న మహిళలు

భీమవరం :

భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలను తిలకించడానికి భీమవరం పట్టణం పరిసర ప్రాంతాల నుంచి క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడలను తిలకించడానికి ప్రత్యేకంగా గ్యాలరీలను ఏర్పాటు చేయడమేగాకుండా వచ్చినవారందరికీ నిర్వాహకులు అల్పాహారం, టీ ఏర్పాటు చేయడంతో పోటీలు ప్రారంభం నుంచి ముగింపు వరకూ ఆసక్తితో తిలకిస్తున్నారు. వృద్ధులు సైతం తరలిరావడం నిర్వాహకులను మరింత ఉత్తేజపరుస్తోంది. బుధవారం పురుషుల విభాగంలో రెండు మ్యాచ్‌లు, మహిళల విభాగంలో రెండు మ్యాచ్‌లు జరిగాయి.

**విజేతలు వీరే..**

పురుషుల విభాగంలో ఇండియన్ యూనివర్సిటీస్, హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. హర్యానా జట్టుపై 25–21, 25–23, 25–19 స్కోరుతో ఇండియన్ యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. సర్వీసెస్, ఆంధ్రా జట్ల మధ్య మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించింది. ఆంధ్రా జట్టుపై 15–25, 28–26, 25–19, 25–23 స్కోరుతో సర్వీసెస్ జట్టు విజేతగా నిలిచింది. మహిళల విభాగంలో కేరళ, మహారాష్ట్ర జట్ల మధ్య మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. మహారాష్ట్రపై 25–16, 25–09, 25–11 స్కోరుతో కేరళ జట్టు విజయం సాధించింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ జట్ల మధ్య మ్యాచ్ ఆసక్తిగా సాగింది. ఆంధ్రప్రదేశ్ జట్టుపై 25–12, 25–16, 25–14 స్కోరుతో తమిళనాడు జట్టు సునాయాసంగా విజయం సాధించింది.



*Indian Univesities and Haryana players in action during the Federation Cup Volleyball Championship in Bhimavaram, Andhra Pradesh*

# Bad start for AP men and women's teams

**Bhimavaram:** Andhra Pradesh men and women's teams lost their opening matches in the Federation Cup Volleyball Championship, being played in Bhimavaram, Andhra Pradesh. Nine men's and five women's teams are in the fray for the eight-day meet, March 11 to 18, organised by the West Godavari District Volleyball Association, under the aegis of the Volleyball Federation of India and the Andhra Pradesh Volleyball Association.

## Wednesday's results (men):

**Match 8:** Punjab Bt Karnataka, 25-21, 25-19, 18-25, 21-25, 15-09.
**Women :** Match 6: IRY bt AP 25-12,25-6,25-7
**Tuesday's results men :** Match 6: Indian Univesities Bt Haryana, 25-21, 25-23, 25-19. Match 7: Services Bt Andhra Pradesh, 15-25, 28-26, 25-19, 25-23.
**Women Match 4:** Kerala Bt Maharashtra, 25-16, 25-09, 25-11.
**Match 5:** Tamil Nadu Bt Andhra Pradesh, 25-12, 25-16, 25-14.

THE HANS INDIA Thu, 15 March 2018
epaper.thehansindia.com//c/27040892

# ఉత్కంఠ పోరు

## ఫెడరేషన్ కప్ వాలీబాల్ టోర్నీ
## లీగ్ దశలో హోరాహోరీ

భీమవరం స్పోర్ట్స్, మార్చి 14 :

భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణంలో జరగుతున్న 31వ పెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపీయన్ షిప్ 2018 పోటీలు నాలుగో రోజు బుధవారం ఉత్కంఠభరితంగా సాగాయి. లీగ్ దశలో ఆడుతున్న జట్లు నువ్వానేన్నట్లు తలపడడంతో పోటీలు చూసే ప్రేక్షకులకు ఆసక్తికరంగా మారాయి. ఈకార్యక్రమంలో టోర్నమెంట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుబ్బరాజు, కార్యదర్శి అల్లూరి పద్మరాజు, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.రమణరావు, జిల్లా అధ్యక్షుడు నారాయణరాజు, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**బాలుర విభాగం :** సర్వీసెస్ జట్టు ఏపీ జట్టుపై 3-1 స్కోర్‌తో విజయం సాధించింది. కర్నాటక జట్టు పంజాబ్ జట్టు, కర్నాటక జట్టుపై 3-0 స్కోర్‌తో విజయం సాధించింది.

**బాలికల విభాగం :** తమిళనాడు జట్టు ఏపీ జట్టుపై 3-0 స్కోర్‌తో విజయం సాధించింది. ఇండియన్ రైల్వే జట్టు ఏపీ జట్టుపై 3-0 తేడాతో గెలిచింది.



హోరాహోరీ తలపడుతున్న సర్వీసెస్, ఏపీ ఆటగాళ్లు



తమిళనాడు, ఏపీ మహిళల జట్లు పోరు

### జాతీయస్థాయి గుర్తింపు లక్ష్యం



ఇండియన్ రైల్వేలో ముంబైలో పనిచేస్తున్నాను. ఏషియన్ ఛాంపియన్ షిప్ థాయిలాండ్‌లో ఆడాను. ఎక్కువ సమయం ప్రాక్టీస్‌కు కేటాయిస్తాను. 6గంటలకు పైగా ప్రాక్టీస్ చేస్తాను. జాతీయస్థాయిలో ప్రతిభ కలిగిన వాలీబాల్ క్రీడాకారిణి కావాలన్నదే లక్ష్యం.

**అధీరా, ముంబై, ఇండియన్ రైల్వే జట్టు**

### ప్రోత్సాహం ఇస్తేనే ముందుకు సాగగలం



క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తేనే ముందుకు సాగగలం. ఇండియన్ రైల్వే ముంబైలో ఉద్యోగం చేస్తున్నాను. వాలీబాల్ ఆటకు ప్రాధాన్యం ఇస్తాను. ఎక్కువ సమయం శిక్షణ తీసుకుంటా. సీనియర్ ఇండియా టీమ్‌లో విజేతగా నిలవాలన్నదే లక్ష్యం.

**సెలోన్ కుమార్, హరియాణా జట్టు**

### చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తా



బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదువుతున్నాను. యూనివర్సిటీ తరఫున ఆడడానికి వచ్చాను. 600 యూనివర్సిటీల్లో ప్రతిభ కలిగిన 12 మంది జట్టుతో ఇక్కడ ఆడడానికి వచ్చాను. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నదే లక్ష్యం.

**ముజీబ్, ఇండియన్ యూనివర్సిటీ**

### సీనియర్స్ టీంలో ఆడడమే లక్ష్యం



రైల్వేలో పనిచేస్తున్నాను. 2012 యూత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ చైనాలో ఆడాను. ఉత్తమ ప్రతిభ కనబరిచాం. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం వచ్చింది. సీనియర్ ఇండియన్ వాలీబాల్ టీమ్‌లో ఆడాలన్నదే లక్ష్యం. శిక్షణతోనే ఆటలో ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుంది.

**కె.అశ్విని, కేరళ, ఇండియన్ రైల్వే జట్టు**

### దేశానికి పేరు తీసుకొస్తా



ఎలక్ట్రిసిటి బోర్డులో ఉద్యోగం చేస్తున్నా. మొదటి నుంచి వాలీబాల్ అంటే ఆసక్తి ఎక్కువగా ఉండేది. చైనాలో 2015, థాయిలాండ్‌లో 2014, జూనియర్ ఏషియన్ ఛాంపియన్ షిప్‌లో ఆడాను. వాలీబాల్‌లో ప్రతిభ కనబరిచి దేశానికి పేరు తీసుకురావాలన్నదే లక్ష్యం.

**బాలకృష్ణ కేరళ జట్టు**

### అంతర్జాతీయ టోర్నీల్లో ఆడతా



క్రీడాకారులకు లక్ష్యం ఉంటేనే క్రీడల్లో ప్రతిభ కనబరచగలం. ఆడేటప్పుడు పాయింట్లు వెనుకబడినా విజయం సాధించగలం అనే ఆలోచనతో ఆడితే సాధించగలం. నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడాలన్నదే లక్ష్యం. ప్రభుత్వ సహకారం బాగుంది.

**జిన్నికేశ్, కేరళ జట్టు**

### చదువుతోపాటు ప్రాక్టీస్‌కు సమయం



డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాను. మూడేళ్లుగా వాలీబాల్ ఆడుతున్నాను. ఇండియన్ నేషనల్ టీమ్‌లో ఆడాలన్నదే లక్ష్యం. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉన్నందునే ఆడుతున్నాను. వాలీబాల్ చిన్నతనం నుంచి ఇష్టం. చదువుతోపాటు ప్రాక్టీస్‌కు సమయం కేటాయిస్తాను.

**సెబాస్టియన్, ఇండియన్ యూనివర్సిటీ**

## నేనొక క్రీడా పిపాసిని..

అతిథితో కాసేపు

# ఏఆర్ కేరాఫ్ వాలీబాల్


న్యూస్‌టుడేతో మాట్లాడుతున్న ఏ.రమణరావు

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే**

ఉద్యోగం కోసం తనకున్న ఇష్టమైన వ్యాపకాన్ని వదులుకునే వారిని మనం చూస్తూ ఉంటాం. దానికి భిన్నంగా తనకున్న అభిరుచిని జీవిత లక్ష్యంగా మార్చుకుని, దాని కోసం ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాన్నే వదులుకున్నారు ఏ.రమణరావు (ఏఆర్). దేశ క్రీడారంగంలో అత్యున్నత పురస్కారాలు అర్జున, ద్రోణాచార్య. ఈ రెండూ సాధించిన ఆయన ప్రస్తుతం వాలీబాల్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం భీమవరంలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఇక్కడికి విచ్చేసిన ఆయనను 'న్యూస్‌టుడే' పలకరించింది. ఈయన స్వస్థలం గుంటూరు.

### ఇండోర్‌లో ఆడే ఆట

వాలీబాల్ అంటే మన దేశంలో ఓపెన్‌గా ఆడతారు. కానీ.. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఇండోర్‌లో ఆడే ఆట. 1895లో అమెరికాకు చెందిన విలియంజి మోర్గానే అనే వ్యాయామ ఉపాధ్యాయుడు మెంటొనెట్టి అనే పేరుతో దీన్ని ప్రారంభించారు. తర్వాత అదే దేశానికి చెందిన మరో వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ హాల్‌సీడ్ 'వాలీబాల్' అని నామకరణ చేశారు. 1905 సంవత్సరంలో మన దేశంలో పరిచయం అయ్యింది.

### నాడు కొందరి సరదా క్రీడ

అమెరికాలో యుద్ధదళంలో పనిచేసే సైనికులు ఇతర దేశాల్లో విధులు నిర్వహించేటప్పుడు విశ్రాంత సమయాల్లో వాలీబాల్ ఆడేవారు. తర్వాత ఇతర దేశాల వ్యాపారులు, పెద్దలు ఎక్కువగా సరదాగా ఆడుతూ ఉండేవారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత వాలీబాల్ విస్తరించింది. దేశంలో అయితే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక శాతం మంది వాలీబాల్ ఆడేవారు. 1964లో టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ పోటీల్లో పురుషుల, మహిళల విభాగాల్లో వాలీబాల్ ప్రారంభమైంది.

### రెండేళ్లు ముందు నుంచే కసరత్తు

60వ దశకంలో ప్రపంచ వ్యాప్తంగా 14 దేశాల్లో మాత్రమే వాలీబాల్ క్రీడ ఉండేది. ఇప్పుడు ఇదే క్రీడను 220 దేశాలు ఆడుతున్నాయి. ప్రపంచంలో అత్యధిక దేశాలు ఆడుతున్న ఏకైక క్రీడ వాలీబాల్ అని గర్వంగా చెప్పుకోవచ్చు. నాలుగేళ్లకి ఒకసారి జరిగే ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్‌షిప్, ఒలింపిక్స్ పోటీలు ఈ రెండింటికి అర్హత జట్లను ఖరారు చేయడానికి రెండేళ్ల ముందు నుంచే సన్నాహక ఎంపిక పోటీలు నిర్వహించాల్సి వస్తుంది. ఎక్కువ దేశాలు ఆడుతున్నాయి కాబట్టి అలా ముందు నుంచి కసరత్తు చేయాల్సిందే. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 35 వేల మంది వరకు వాలీబాల్ క్రీడాకారులు ఉన్నారు.

### ఆటగాడిగా.. శిక్షకుడిగా

గుంటూరు హిందూ కళాశాలలో బీఎస్సీ చదివే రోజుల్లో అంటే.. 1966 నుంచి పూర్తిస్థాయిలో వాలీబాల్ ఆడటం ప్రారంభించా. దశాబ్ద కాలం పాటు ప్రతిభావంతమైన క్రీడాకారుడిగా సత్తా చాటా. దేశ విదేశాల్లో నా ప్రతిభను చూసిన కేంద్ర ప్రభుత్వం 1978లో అర్జున అవార్డును ఇచ్చి సత్కరించింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ బెంగళూరులో ఏడాది పాటు డిప్లమో పూర్తి చేసి 1980 నుంచి జాతీయ వాలీబాల్ జట్టుకి సహాయ శిక్షకుడిగా బాధ్యతలు చేపట్టా. నా గురువు ఎస్.కోదండరామయ్య అప్పుడు జాతీయ జట్టు ప్రధాన శిక్షకుడు. ఆయన ప్రోత్సాహంతో అక్కడ కూడా అనతికాలంలోనే తన ప్రత్యేకత చాటుకున్నాను. తర్వాత ప్రధాన శిక్షకుడిగా బాధ్యతలు స్వీకరించాను. 1981లో ఆస్ట్రేలియా మన దేశానికి వచ్చి ఇక్కడ ఆడిన మూడు టెస్టుల్లోనూ మన దేశం విజయం సాధించింది. 1982లో జరిగిన ఏషియన్ గేమ్స్‌లోనూ ప్రధాన శిక్షకుడిగా జాతీయ వాలీబాల్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించా. దీంతో 1990లో కేంద్ర ప్రభుత్వం ద్రోణాచార్య అవార్డుతో సత్కరించింది. ఆ విధంగా ఆటగాడిగా అర్జున... శిక్షకుడిగా ద్రోణాచార్య అవార్డులను దక్కించుకున్న తొలి తెలుగు వ్యక్తి నేను కావడం విశేషం

### అలా ఉద్యోగానికి స్వస్తి

వాలీబాల్ శిక్షకుడిగా రాణించడం జీవిత లక్ష్యమనుకుని 1979లో భారతీయ స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగానికి వీడ్కోలు చెప్పా. ఉద్యోగం చేస్తూ నిత్యం వాలీబాల్ ఆడటానికి కొంత వరకు కుదిరినా శిక్షణ ఇవ్వడానికి అవకాశం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నా. అప్పటికి చెన్నైలో పనిచేస్తూ అక్కడే తిరుపూర్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున వాలీబాల్ ఆడటం, శిక్షణ ఇవ్వడం ప్రారంభించా.

1966లో తపాలా శాఖ ఆడిట్ విభాగంలో ఉద్యోగ జీవితం ప్రారంభించా. ఆ ఉద్యోగం హైదరాబాద్‌లో చేయడం వల్ల ఆ సమయంలో అక్కడ ఉన్న జాతీయస్థాయి సీనియర్ క్రీడాకారులతో కలిసి ఆడే అవకాశం వచ్చింది. అది నా కెరీర్‌కు బాగా ఉపయోగపడిందని చెప్పవచ్చు. ఏడాది తర్వాత దక్షిణ మధ్య రైల్వే ఏర్పడినప్పుడు శాఖ అన్ని క్రీడల నుంచి జట్లను తయారు చేసుకునే క్రమంలో ఉద్యోగాల నియామకం చేపట్టింది. నాకు రైల్వే ఉద్యోగం రావడంతో రైల్వే జట్టులో ఆడా. శిక్షకుడిగా సుమారు 2 వేల మందికి తర్ఫీదు ఇవ్వగా వారిలో 90 శాతం మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం ఎంతో సంతోషించదగిన విషయం. 1986లో జర్మనీలోని ఎఫ్ఐయూబీ ప్రపంచంలోని 39 మంది వాలీబాల్ శిక్షకులను ఆహ్వానించగా మన దేశం నుంచి ఆహ్వానం అందుకుని అక్కడ మూడు వారాల పాటు శిక్షణ పొందా. ఎఫ్ఐయూబీ ఆదేశాల మేరకు ఏషియన్, ఆఫ్రికాల్లోని 24 దేశాల్లో వాలీబాల్ శిక్షకుడిగా పని చేశా.

### సభ్యత్వం తప్పనిసరి చేశాం

క్రీడలకు కావాల్సింది మైదానాలు. ఇప్పటికీ మన దేశంలో మైదానాలు చాలా తక్కువగానే ఉన్నాయి. ఉన్న వాటిని ఉపయోగించుకోవడంలోనూ మనం వెనుకబడే ఉన్నాం. దేశంలో క్రీడా సాధన అంటే. . ఉదయం, సాయంత్రం వేళల్లోనే చేస్తారు. ఇతర దేశాల్లో రోజులో ఎప్పుడు అవకాశం వస్తే అప్పుడే క్రీడాసాధన చేస్తుంటారు. ఆ విధంగా వారు మైదానాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటారు. పైగా అక్కడ ఆటలను బట్టి వేర్వేరుగా ఉండటంతో టోర్నీల సమయంలో వాటిని ఉపయోగించుకుంటున్నారు. అలా కాకుండా అన్ని ఆటలు ఆడేందుకు ఉపయోగపడే రీతిలో ఉంటే బహుళ ప్రయోజనాలు ఉంటాయి. మన ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించాలి. వాలీబాల్ క్రీడాకారులు తప్పనిసరిగా వాలీబాల్ సంఘంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడాన్ని ఈ ఏడాది నుంచే ప్రారంభించాం. అదే విధంగా ప్రతి జిల్లాలో క్లబ్‌లను కూడా ప్రోత్సహిస్తున్నాం. కనీసం ఆయా క్లబ్‌ల్లో ప్రతినిధులుగా చేరినా దేశంలో ఎంత మంది క్రీడాకారులు ఉన్నారనే విషయం కచ్చితంగా తెలుస్తుంది.

# నువ్వా.. నేనా



నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న క్రీడాకారిణులు



హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

## ఉత్కంఠభరితంగా వాలీబాల్ పోటీలు

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరం కాస్మో క్లబ్ ఆవరణలో ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు ఉత్కంఠభరితంగా జరుగుతున్నాయి. దేశంలో 14 జట్ల క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్లు బుధవారం తలపడ్డారు. కళాశాల విద్యార్థులతో పాటు గ్రామీణ ప్రాంత యువకులు, వృద్ధులు పోటీలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఉదయం నుంచి ఎండలు ఎక్కువగా ఉండటంతో సాయంత్రం పోటీలను ప్రారంభించి రాత్రి వరకు నిర్వహిస్తున్నారు. ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారుడికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తున్నారు.

### విజేతల వివరాలు

పురుషుల విభాగంలో ఇండియన్ యూనివర్సిటీస్ జట్టు హరియాణాపై గెలుపొందింది. సర్వీసెస్ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది. మహిళల విభాగంలో కేరళ జట్టు మహారాష్ట్రపై, తమిళనాడు జట్టు ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందింది.


శ్రద్ధాంజలి

జననం 23-6-1951

మరణం 07-3-2018

కుటుంబ సభ్యులు

Ph: 9849) 28433

# Punjab men down Karnataka

TIMES NEWS NETWORK

**Visakhapatnam:** Punjab defeated Karnataka for their second win in men's pool A league of the 31st Federation Cup volleyball tournament at the Cosmopolitan Club in Bhimavaram on Wednesday evening.

Karnataka, who have upset National champions Kerala in their first match, came back from two sets down to force the match into the decider but lost tamely. Punjab who could not make it to the last four in the Kozhikode Nationals, won 25-21, 25-19, 18-25, 21-25, 15-9. They need another win in the four-team pool to ensure their place in the knockout semifinals.

On Tuesday night, Services, winners of Federation Cup last year, downed hosts Andhra Pradesh 3-1 after losing the first set in pool B. AP lost the second set on extra points and lost the next two after a good fight. This was Services' first win in two matches, after they lost to Indian Universities in their first match. Andhra, fourth last year, were yet to record a win after playing three matches in the five-team pool. In the women's round robin league, Tamil Nadu defeated Andhra Pradesh in straight sets for their second win in the five-team contest. Andhra, who finished fourth in Federation Cup last year, lost both the matches they played so far.

**Results: Men's Pool A:** Punjab bt Karnataka 25-21, 25-19, 18-25, 21-25, 15-9.

**Tuesday results: Men's pool B:** Services bt Andhra Pradesh 15-25, 28-26, 25-19, 25-23.

**Women's round robin league:** Tamil Nadu bt Andhra Pradesh 25-12, 25-16, 25-14.

# రసవత్తరంగా సాగుతున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు (14/03/18)

Posted on 15 Mar, 2018 in General | 0 Comments






__భీమవరం డాట్ కామ్, న్యూస్ డెస్క్ (14/03/18.. 04.30pm)__ భీమవరం కాస్మో క్లబ్ ఆవరణలో ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. బుధవారం పురుషుల విభాగంలో ఇండియన్ యూనివర్సిటీస్ జట్టు హరియాణా పై గెలుపొందింది. సర్వీసెస్ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టు పై విజయం సాధించింది. మహిళల విభాగంలో కేరళ జట్టు మహారాష్ట్ర పై, తమిళనాడు జట్టు ఆంధ్రప్రదేశ్ పై గెలుపొందింది. ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారుడికి రూ.5 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కాస్మో పాలిటన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రాము, తటవర్తి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి అల్లూరి పద్మరాజు, జిల్లా సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాసరాజు (డీఎస్), నారాయణరాజు పాల్గొన్నారు.





# Punjab surmounts Karnataka's challenge

## Railways has it easy against Andhra Pradesh in the women's section

**FED CUP**

A. JOSEPH ANTONY
BHIMAVARAM

Punjab prevailed over Karnataka 25-21, 25-19, 18-25, 21-25, 15-9 in their men's Group A match of the Federation Cup volleyball tournament here on Wednesday evening.

Spilt services sapped Karnataka's campaign especially in the first two sets. In contrast Punjab's Hardeep Singh unleashed an ace that bounced off the rival turf untouched.

The northern side was better with receiving too, often opportunistic to prop the ball over into vacant spaces on the opponent's half. More importantly, the it manoeuvred the early interception to huge advantage when its boosters set up splendid spiking possibilities.

Karnataka reaped the dividends in the third when it followed suit, Sujith Kumar's cross court smashing from front left supplementing Anup D'Costa's hits from the right. The latter's retrieval of the ball zipping beyond the scorer's table to set up a scoring chance verged on the spectacular. The strapping all-rounder was adjudged best player of the contest.



**Bang!** Karnataka's Ashwal Rai smashes past Punjab blockers Ranjit Singh and Rajvir Singh in their Group A match on Wednesday. • SPECIAL ARRANGEMENT

The southern squad was mostly at the receiving end in the fourth too, leading in spurts but never quite dominant. Even on those few occasions it couldn't quite shake off its frailty with the serve. Amidst the slip-ups, Karnataka captain A. Karthik's jump and top-spin serves stood out.

Despite being down by two sets, Karnataka clawed its way back to stretch the contest into the decider.

Punjab sped off to 8-3 in the closing set, Gagandeep's ace coming as a shot in the arm in the winner separating itself from the loser.

In the churn that the court became, Punjab's players were better positioned too, finding themselves more often in the right place, importantly at the right time.

Later in the evening, Railways women crushed Andhra Pradesh 25-12, 25-6, 25-7.

**The scores: Men: Group A:** Punjab bt Karnataka 25-21, 25-19, 18-25, 21-25, 15-9. **Women:** Indian Railways bt AP 25-12, 25-6, 25-7.

# హోరాహోరీ


## రసవత్తరంగా ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు



తల పడుతున్న కర్ణాటక, కేరళ క్రీడాకారులు



కేరళపై విజయం సాధించిన కర్ణాటక జట్టు



సర్వీస్ చేస్తున్న కేరళ క్రీడాకారుడు

భీమవరం:

వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. భీమవరంలో కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణ క్రీడాకారులతో సందడిగా మారింది. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నిర్వహిస్తున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్–2018 పోటీలు మంగళవారం రసవత్తరంగా సాగాయి. పోటీలను తిలకించడానికి భీమవరం పరిసర ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా తరలివస్తున్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు నిర్వహించడం మరింత ఆసక్తిని కలిగిస్తోంది.

**నువ్వానేనా..** పురుషుల విభాగంలో మూడు మ్యాచ్‌లు జరిగాయి. కర్ణాటక–కేరళ మధ్య జరిగిన పోరులో 23–25, 26–24, 25–22, 17–25, 15–11 స్కోరుతో కర్ణాటక జట్టు విజయం సాధించింది. పంజాబ్–తమిళనాడు మధ్య జరిగిన పోటీలో 25–20, 22–25, 24–26, 25–18, 15–05 స్కోరుతో పంజాబ్ జట్టు విజయం సాధించింది. ఇండియన్ రైల్వేస్–ఆంధ్రప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 25–14, 25–22, 25–18 పాయింట్లతో వరుసగా మూడు సెట్లు గెలిచి ఇండియన్ రైల్వేస్ విజయ ఢంకా మోగించింది. మహిళల విభాగంలో ఒక మ్యాచ్ జరిగింది. ఇండియన్ రైల్వేస్–మహారాష్ట్ర మధ్య జరిగిన పోటీల్లో 25–16, 25–11, 25–15 స్కోరుతో ఇండియన్ రైల్వేస్ విజయం సాధించింది.

# కాస్మోపాలిటన్ క్లబ్ లో కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు

**భీమవరం, ప్రభ న్యూస్ :** స్థానిక కాస్మో పాలిటన్ క్లబ్ లో జరుగుతున్న 31 వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. రెండోవ రోజు మ్యాచ్ 1 లో కర్ణాటక జట్టు కేరళ జట్టులు పోటీ పడగా కర్ణాటక జట్టు విజయం సాధించింది. మ్యాచ్ 2 లో పంజాబ్ జట్టు, తమిళనాడు జట్టులు పోటీ పడగా పంజాబ్ జట్టు విజయం సాధించింది. మెన్ విభాగంలో మ్యాచ్ 1 లో కర్నాటక జట్టు కేరళ జట్టు పోటీ పడగా కర్ణాటక జట్టు విజయం సాధించింది. మ్యాచ్ 2 లో పంజాబ్ జట్టు తమిళనాడు జట్టులు పోటీ పడగా పంజాబ్ జట్టు విజయం సాధించింది. మ్యాచ్ 3 లో ఇండియన్ రైల్వే, ఆంధ్రప్రదేశ్ జట్టులు పోటీ పడగా ఇండియన్ రైల్వే జట్టు విజయం సాధించింది. ఉమెన్ విభాగంలో ఇండియన్ రైల్వే, మహారా ష్ట్ర జట్టులు పోటీ పడగా ఇండియన్ రైల్వే విజయం సాధించింది.




Wed, 14 March 2018
epaper.prabhanews.com//c/27015374





తలపడుతున్న కేరళ, కర్నాటక జట్లు



# హోరాహోరీగా ఫెడరేషన్ కప్ వాలీబాల్

**భీమవరం స్పోర్ట్సు, మార్చి 13 :** భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్ ఆవరణలో జరుగుతున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ - 2018 పోటీలు మూడవరోజు మంగళవారం లీగ్ పోటీలు హోరాహోరీగా సాగాయి. టోర్నమెంట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుబ్బరాజు, సెక్రటరీ అల్లూరి పద్మరాజు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరాజు, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**విజేతలు :**

**పురుషుల విభాగంలో :** కర్నాటక జటు, కేరళ జట్టుపై 3-2 స్కోరుతో విజయం సాధించింది. పంజాబ్ జట్టుపై తమిళనాడు జట్టు 3-2 స్కోరుతో, ఇండియన్ రైల్వేస్ జట్టు ఏపీ జట్టుపై 3-0 స్కోరుతో విజయం సాధించాయి.ఇండియన్ యూనివర్సిటీ జట్టు,హరియాణా జట్టుపై స్కోరుతో విజేతగా నిలిచింది. ఇండియన్ యూనివర్సిటీ జట్టు హరియాణాపై 3-0 తేడాతో విజయం సాధించింది.

**మహిళల విభాగంలో :**

ఇండియన్ రైల్వేస్ జట్టు మహారాష్ట్ర జట్టుపై 3-0 స్కో రుతో విజయం సాధించింది. కేరళ జట్టు, మహారాష్ట్ర జట్లు తలపడగా కేరళ జట్టు మహారాష్ట్ర జట్టుపై 3-0 తేడాతో విజయం సాధించింది.

## టోర్నమెంట్ నిర్వహణకు ప్రభుత్వ సహకారం అంతంతే..

**ఎ.రమణరావు,అర్జున, ద్రోణాచార్య అవార్డుల గ్రహీత, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి**



ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించలేక పోయాం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా జాతీయస్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం. టోర్నమెంట్ నిర్వహణకు ప్రభుత్వం నుంచి కొంత శాతమే సహకారం అందుతోంది. మిగిలింది స్పాన్సర్లతో సాగిస్తున్నాం. ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం వల్ల వాలీబాల్ నియమ నిబంధనలు ఇక్కడ యువత తెలుసుకోగలుగుతారు. వాలీబాల్‌పై ఈ ప్రాంతాల్లో ఆసక్తి కూడా పెరుగుతోంది.

# ఆటగాళ్ల జోరు.. ప్రేక్షకుల హుషారు

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** ఆటగాళ్ల జోరు ప్రేక్షకుల్లో హుషారును నింపుతుంది. భీమవరం కాస్మో క్లబ్ ఆవరణలో ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లు నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్నాయి. రెండో రోజు మంగళవారం కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఇండియన్ రైల్వేస్, ఇండియన్ యూనివర్సిటీస్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ క్రీడాకారుడికి రూ.5 వేలు నగదు బహుమతి అందజేస్తున్నారు. వాలీబాల్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి ఎ.రమణరావు పోటీలను పర్యవేక్షిస్తున్నారు. కాస్మో పాలిటన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రాము, తటవర్తి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి అల్లూరి పద్మరాజు, జిల్లా సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాస రాజు(డీఎస్), నారాయణరాజు టోర్నీ నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు.

**విజేతలు వీరే**

పురుషుల విభాగంలో మొదటి మ్యాచ్‌లో కర్ణాటక జట్టు కేరళ జట్టుపై, రెండో మ్యాచ్‌లో పంజాబ్ జట్టు తమిళనాడు జట్టుపై విజయం సాధించింది. మూడో మ్యాచ్‌లో ఇండియన్ రైల్వేస్ జట్టు ఆంధ్రప్రదేశ్‌పై, ఇండియన్ యూనివర్సిటీస్ హర్యానాపై, మహిళల విభాగంలో తొలి మ్యాచ్‌లో ఇండియన్ రైల్వేస్ జట్టు మహారాష్ట్ర జట్టుపై విజయం సాధించింది.



గెలుపొందిన కర్ణాటక వాలీబాల్ జట్టు



జాతీయ వాలీబాల్ సంఘం ఉపాధ్యక్షుడు రమణరావును సన్మానిస్తున్న ప్రముఖులు




విజయం సాధించిన కేరళ జట్టు

# AIU lads march on merrily

## Despite a few lapses, subdue Haryana's hardened pros

**FED CUP**

A. JOSEPH ANTONY
BHIMAVARAM




**Moment to remember:** AIU skipper T. Sathriyan receives the Player-of-the-Match award from Dronacharya A. Ramana Rao. G.E. Sridharan is at extreme left. ▪ SPECIAL ARRANGEMENT

There was no stopping the march of youth. Haryana learnt it the hard way, defeated in straight sets by an exuberant Association of Indian Universities (AIU) squad 25-21, 25-23, 25-19 in their men's Group B match of the Federation Cup volleyball tournament here on Tuesday evening.

There were rough edges to the student side, some serves crashing into the net or going long.

Undeterred, the youngsters bashed on, their forceful frontline and resilient backline reducing Haryana's hardened pros to submission at first and subsequently defeat.

Diagonal spiking by Mujib and captain T. Sathriyan made it hard for Haryana to dig up the hits.

So was AIU's multiple block up for almost any challenge, giving the youngsters much more than an edge in the jousts.

In the first two games, the AIU lads were behind but that didn't weaken belief in their abilities and the team worked its way around the odds to move to the fore on the vital last five points.

It was there that the wiry lads, with their lean and mean game, showed maturity beyond their years.

Timely substitutions ensured freshness in AIU's campaign.

In contrast Haryana's approach appeared jaded, if not exhausted, evident from the last game's score in which the northern side really ran out of steam. Sathriyan was duly adjudged best Player-of-the-Match, feted by no less than Dronacharya duo A. Ramana Rao and G.E. Sridharan, both of them also Arjuna Awardees.

**The scores: Men: Group B:** Association of Indian Universities bt Haryana 25-21, 25-23, 25-19; Indian Railways bt Andhra Pradesh 25-14, 25-22, 25-18.

**Women:** Kerala bt Maharashtra 25-16, 25-9, 25-11. **Monday:** Railways bt Maharashtra 25-16, 25-11, 25-15.

**THE HINDU**

# Universities continue their winning spree

Times News Network

**Visakhapatnam:** All India Universities, who shocked holders Services in their opening match, accounted for Haryana in straight sets in a pool A match of the 31st Federation Cup volleyball championships at the Cosmopolitan Club, Bhimavaram on Tuesday. The universities team, which won a five-set thriller against Services, who were third in the recently held National championships, had a rather easy match against Haryana as they won 25-21,25-23, 25-19.

**VOLLEYBALL**

In the five-team women's league, Kerala, runners-up last year and also in the Nationals, defeated Maharashtra in straight sets for their second win. This was Maharashtra's third loss. Tamil Nadu and Railways have one win so far in the tournament. The organisers felicitated Droncharya and Arjuna awards winner A Ramana Rao on Monday night.

**Results: Men (Pool A)**: All India Universities bt Haryana 25-21,25-23,25-19. **Women's round-robin**: Kerala bt Maharashtra 25-16,25-9,25-11. **Monday's: Men (Pool A)**: Punjab bt Tamil Nadu 25-20,22-25,24-26,25-18,15-5. **Pool B**: Indian Railways bt Andhra Pradesh 24-14,25-22,25-18. **Women**: Indian Railways bt Maharashtra 25-16,25-11,25-15.

వార్త బుధవారం 14 మార్చి 2018
పశ్చిమగోదావరి

# హోరాహోరీగా ఫెడరేషన్‌కప్ వాలీబాల్ పోటీలు

## అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమణరావుకు ఘన సత్కారం


అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎ. రామారావును సత్కరిస్తున్న క్లబ్ పాలకవర్గం



హోరాహోరీగా జరుగుతున్న మ్యాచ్‌లో కేరళఆడగాడి విన్యాసం

**భీమవరం టౌన్, మార్చి 13, ప్రభాతవార్త:**

ఫెడరేషన్‌కప్ ఛాంపియన్‌షిప్ జాతీయ వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. మంగళవారం స్థానిక కాస్మోక్లబ్‌లో జరిగిన పోటీల్లో వివిధ జట్ల మధ్య జరిగిన పోటీలు ఉత్కంఠబరితంగా సాగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి క్రీడాభిమానులు విచ్చేసి పోటీలను తిలకించారు. అర్జున అవార్డు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎ. రమణరావును కాస్మోక్లబ్ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంటుగా, ఎపి వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శిగా రమణరావు గ్రామీణ క్రీడ వాలీబాల్ క్రీడాభివృద్ధికి చేస్తున్న సేవలను ఈ నంద ర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలోవాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి రామవతార్‌సింగ్ జాఖర్, టోర్నమెంటు నిర్వహణా కమిటి అద్యక్షుడు డివి సుబ్బరాజు, కాస్మోక్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, కాస్మో రాజ బాబు, సత్యవర్మ, నారాయణరాజు, డియస్ రాజు (డిఎస్)లు పాల్గొన్నారు.

**పోటీల వివరాలు:** పురుషుల విభాగంలో కేరళ జట్టును 23-25, 26-24, 25-22, 27-25, 15-11 స్కోరుతో కర్ణాటక జట్టు ఓడించింది. తమిళనాడు జట్టుపై పంజాబ్ జట్టు 25-20, 22-25, 24-26, 25-18, 15-05 స్కోరుతో విజయంసాధించింది. ఇండియన్ రైల్వేస్ జట్టుపై 25-14, 25-22, 25-18 స్కోరుతో ఆంధ్రప్రదేశ్ జట్టు గెలిచింది. మహిళల విభాగం లో ఇండియన్ రైల్వేస్ జట్టుపై 25-16, 25-11, 25-15 స్కోరుతో మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది.


విజయం సాధించిన కర్ణాటక క్రీడా జట్టు, కాస్మో రాజబాబు

# జోరుగా సాగుతున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు

**భీమవరం, ప్రభ న్యూస్ :** స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ లో 31 వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు జోరుగా జరుగుతున్నాయి. మెన్స్ విభాగంలో మ్యాచ్ 1 లో హార్యానా ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు పోటీ పడగా హార్యానా రా ష్ట్రం విజయం సాధించింది. ఉమెన్ విభాగంలో మ్యాచ్ 3 లో కేరళ, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలు పోటీ పడగా కేరళ విజయం సాధించింది. మ్యాచ్ 4 లో తమిళనాడు, మహారా ష్ట్రలు పోటీ పడగా తమిళనాడు విజయం సాధించింది.





# హోరా హోరీ

భీమవరంలో
ఫెడరేషన్ కప్
వాలీబాల్ పోటీలు




తలపడుతున్న
ఏపీ-కేరళ
మహిళల జట్లు

-16 లో..

ఆంధ్రజ్యోతి Tue, 13 March 2018
epaper.andhrajyothy.com//c/26984560

# హోరాహోరీగా ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు



పోటీల్లో తలపడుతున్న హర్యానా-ఆంధ్రప్రదేశ్ (పురుషులు)జట్లు , కేరళ-ఆంధ్రప్రదేశ్ ( మహిళలు) జట్లు

ఆంధ్రభూమి బ్యూరో

భీమవరం, మార్చి 12: ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్-2018 పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. భీమవరంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలోని పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఈ పోటీలను ఏర్పాటుచేసింది. ఈ నెల 11వ తేదీ నుంచి ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. సోమవారం పురుషుల విభాగంలో హర్యానా-ఆంధ్రప్రదేశ్, ఇండియన్ యూనివర్శిటీస్-సర్వీసెస్ మధ్య పోటీ జరిగింది. హర్యానా జట్టు ఆంధ్రప్రదేశ్ పై 25-21,25-19,25-21 స్కోరుతో విజయం సాధించింది. ఇండియన్ యూనివర్శిటీస్-సర్వీసెస్ మధ్య జరిగిన పోరులో ఇండియన్ యూనివర్శిటీస్ 29-27, 25-123, 17-25, 27-25స్కోరుతో విజయం సాధించారు. ఇక మహిళల విభాగంలో కేరళ రాష్ట్రం జట్టు ఆంధ్రప్రదేశ్ పై 25-17, 25-12, 25-13 స్కోరుతోను, తమిళనాడు జట్టు మహారాష్ట్రపై 25-18,25-14,25-13 స్కోరుతో విజయం సాధించింది.

# రసవత్తరంగా వాలీబాల్ పోటీలు

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరం కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. జాతీయ పోటీలు కావడం, సాయంత్రం ప్రారంభమై రాత్రి వరకు జరుగుతూ ఉండటంతో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. వాలీబాల్ అభిమానుల పోటీలను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో అభిమానులు పోటీలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ సంఘం, కాస్మో క్లబ్ ప్రతినిధులు పోటీలు పర్యవేక్షిస్తున్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణరావు, జిల్లా ప్రతినిధులు దాట్ల శ్రీనివాసరాజు (డీఎస్), నారాయణరాజు, కాస్మో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రామరాజు, తటవర్తి కృష్ణబాబు, సంయుక్త కార్యదర్శి అల్లూరి పద్మరాజు తదితరులు సహకారం అందిస్తున్నారు.

## విజేతలు వీరే

పురుషుల విభాగంలో తొలి మ్యాచ్‌లో హరియాణా జట్టు ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ఇండియన్ యూనివర్సిటీస్ జట్టు సర్వీసెస్ జట్టుపై విజయం సాధించింది. మహిళల విభాగంలో మూడో మ్యాచ్‌లో కేరళ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై, నాలుగో మ్యాచ్‌లో తమిళనాడు జట్టు మహారాష్ట్రపై విజయం సాధించింది.



ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందిన హరియాణా జట్టు





ఆంధ్రప్రదేశ్ జట్టుపై గెలుపొందిన కేరళ జట్టు

# ఫ్లడ్‌లైట్లు వెలుగుల్లో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు (12/03/18)

Posted on Mar, 2018 in General | 0 Comments




***భీమవరం డాట్ కామ్, న్యూస్ డెస్క్ (12/03/18.. 07.30pm)***

ఫ్లడ్‌లైట్లు వెలుగుల్లో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు భీమవరం కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో హోరాహోరీగా సాగాయి. పోటీల్లో పురుషుల విభాగంలో తొలి మ్యాచ్‌లో హరియాణా జట్టు ఆంధ్రప్రదేశ్ పై గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ఇండియన్ యూనివర్సిటీస్ జట్టు సర్వీసెస్ జట్టుపై విజయం సాధించింది. మహిళల విభాగంలో మూడో మ్యాచ్‌లో కేరళ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై, నాలుగో మ్యాచ్‌లో తమిళనాడు జట్టు మహారాష్ట్రపై విజయం సాధించింది. వాలీబాల్ అభిమానుల పోటీలను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో అభిమానులు పోటీలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణరావు, దాట్ల శ్రీనివాసరాజు (డీఎన్), నారాయణ రాజు, కాస్మో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రామరాజు, తటవర్తి కృష్ణబాబు, సంయుక్త కార్యదర్శి అల్లూరి పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.



ఈనాడు
March 13, 2018

# రసవత్తరంగా వాలీబాల్ పోటీలు

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరం కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. జాతీయ పోటీలు కావడం, సాయంత్రం ప్రారంభమై రాత్రి వరకు జరుగుతూ ఉండటంతో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. వాలీబాల్ అభిమానుల పోటీలను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో అభిమానులు పోటీలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ సంఘం, కాస్మో క్లబ్ ప్రతినిధులు పోటీలు పర్యవేక్షిస్తున్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణరావు, జిల్లా ప్రతినిధులు దాట్ల శ్రీనివాసరాజు (డీఎస్), నారాయణరాజు, కాస్మో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రామరాజు, తటవర్తి కృష్ణబాబు, సంయుక్త కార్యదర్శి అల్లూరి పద్మరాజు తదితరులు సహకారం అందిస్తున్నారు.

## విజేతలు వీరే

పురుషుల విభాగంలో తొలి మ్యాచ్‌లో హరియాణా జట్టు ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ఇండియన్ యూనివర్సిటీస్ జట్టు సర్వీసెస్ జట్టుపై విజయం సాధించింది. మహిళల విభాగంలో మూడో మ్యాచ్‌లో కేరళ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై, నాలుగో మ్యాచ్‌లో తమిళనాడు జట్టు మహారాష్ట్రపై విజయం సాధించింది.


ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందిన హరియాణా జట్టు


ఆంధ్రప్రదేశ్ జట్టుపై గెలుపొందిన కేరళ జట్టు

© 2018 all rights reserved

# Karnataka edges past Kerala

## Former plays it safe and holds its nerve in the decider

A. JOSEPH ANTONY
BHIMAVARAM




**High intensity:** Best player of the match C. Ajithlal of Kerala unleashes a jump serve against Karnataka. ▪

Karnataka stunned reigning senior National men's champion Kerala 23-25, 26-24, 25-22, 17-25, 15-11 in their Group A match of the Federation Cup volleyball tournament at the Cosmopolitan Club on Monday evening.

Late on Sunday night, Association of Indian Universities (AIU) shocked title holder Services 29-27, 25-13, 17-25, 27-25.

Karnataka ran Kerala close in the opening set 23-25.

In the second, Karnataka did itself no favours with four service errors about halfway through the game.

Such slackness saw Kerala catch up at 20. Level again at 24, Karnataka inched ahead to wrap up the set 26-24.

The slip-ups in service persisted for Karnataka in game three too, this factor alone weakening its cause.

The overpass, sparingly used by Kerala, was employed by Karnataka too and to good effect, especially to close out the third 25-22.

Karnataka's weakness with the opening missive saw it concede a 12-point lead in the fourth, Kerala's relatively error-free game gaining from points gifted away by its opponent.

Not surprisingly, Karnataka dropped the penultimate game by slamming a serve into the net.

Karnataka cleaned up its act in the decider, playing it safe through floaters, held its nerve on the crucial points and prevailed 15-11.

Best player of the match C. Ajithlal and Shon T. John xcelled for Kerala, while Anup D'Costa shone for Karnataka.

**The scores:**

**Men: Group A:** Karnataka bt Kerala 23-25, 26-24, 25-22, 17-25, 15-11. **Group B:** AIU bt Services 29-27, 25-13, 17-25, 27-25.

A VI-ON

# హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - భీమవరం

స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్‌లో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పురుషుల విభాగంలో మ్యాచ్-1లో హర్యానా-ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు పోటీపడ్డారు. ఈ పోటీలో హర్యానా విజయం సాధించింది. మహిళల విభాగం మ్యాచ్-3లో కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పోటీ పడగా కేరళ విజయం సాధించింది. మ్యాచ్-4లో తమిళనాడు, మహారాష్ట్ర జట్లు పోటీపడగా తమిళనాడు విజయం సాధించింది.



విజేతగా నిలిచిన హర్యానా జట్టు



విజయం సాధించిన కేరళ జట్టు





వాలీబాల్ పోటీల్లో హోరాహోరీగా తలపడుతున్న జట్లు

# హోరాహోరీ

భీమవరం : భీమవరంలో జరుగుతున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నిర్వహిస్తున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్–2018 పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 9 పురుషుల జట్టు, 5 మహిళల జట్లు పాల్గొంటున్నాయి. సోమవారం పురుషుల విభాగంలో హరియాణ–ఆంధ్రప్రదేశ్ జట్లు పోటీపడగా హరియాణ 25–21,25–19,25–21 స్కోరుతో గెలిచింది. ఇండియన్ యూనివర్సిటీస్–సెర్విస్ జట్ల మధ్య జరిగి పోటీలో 29–27, 25–13, 17–25, 27–25 స్కోరుతో ఇండియన్ యూనివర్సిటీస్ జట్టు గెలిచింది.

మహిళా విభాగంలో కేరళ–ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడగా 25–17, 25–12, 25–13 స్కోరుతో కేరళ జట్టు, తమిళనాడు–మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన పోటీలో 25–18,25–14,25–13 స్కోరుతో తమిళనాడు జట్టు విజయం సాధించినట్టు పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.నారాయణరాజు తెలిపారు.

# ఉత్సాహంగా ఫెడరేషన్ కప్ ఛాంపియన్ షిప్ పోటీలు


హోరాహోరీ తలపడుతున్న కేరళ- ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ జట్లు

భీమవరం టౌన్, మార్చి 12, ప్రభాతవార్త: జాతీయ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా జరుగుతున్నాయి. భీమవరంలో జరుగుతున్న 31వ ఫెడరేషన్‌కప్ పోటీలు 2వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌లలో మెన్స్ విభాగంలో హర్యానా జట్టు,

తరువాయి 2వ పేజీలో

వార్త
Tue, 13 March 2018
epaper.vaartha.com//c/26984504

# ఉత్సాహంగా ఫెడరేషన్ కప్
# ఛాంపియన్ షిప్ పోటీలు




ఆదివారం భీమవరంలో హోరాహోరీ తలపడుతున్న కేరళ- ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ జట్లు

**భీమవరం టౌన్, మార్చి 12, ప్రభాతవార్త:** జాతీయ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా జరుగుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరగుతున్న 31వ ఫెడరేషన్‌కప్ పోటీలు 2వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌లలో మెన్స్ విభాగంలో హార్యానా జట్టు, ఆంధ్రప్రదేశ్ జట్టుపై 25-21, 25-19, 25-21 స్కోరుతో విజయం సాధించింది. సర్వీసెస్ జట్టుపై 29-27, 25-13, 27-15 తేడాతో ఇండియన్ యూనివర్శిటీ జట్టు విజేతగా నిలిచింది. ఉమెన్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుపై 25-17, 25-12, 25-13 స్కోరుతో కేరళ జట్టు విజయం సాధించగా, మహారాష్ట్ర జట్టుపై 25-18, 25-14, 25-13 స్కోరుతో తమిళనాడు జట్టు విజయం సాధించింది. టోర్నమెంటు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దాట్ల సుబ్బరాజు, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి రామవతార్‌సింగ్ జాఖర్, కాస్మోక్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, సత్యవర్మ, నారాయణరాజు, డియస్ రాజు (డిఎస్)లు పాల్గొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.

వార్త
Tue, 13 March 2018
epaper.vaartha.com//c/26985782

# క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- భీమవరంలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్
- పోటీలు ప్రారంభించిన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



క్రీడా కోర్టును ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

భీమవరం స్పోర్ట్సు, మార్చి 11 : జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేది క్రీడలేనని పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్ 2018 పోటీలను ఆదివారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగానే క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు ప్రోత్సాహం, సహకారం ఇస్తున్నారన్నారు. క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారన్నారు. వాలీబాల్, కబడ్డీ క్రీడలు మాస్ క్రీడలని వీటిని వీక్షించే వారి సంఖ్య చాలా ఎక్కువ ఉంటుందన్నారు. గుంటూరులో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు ఒకే రోజున 10 వేల మంది చూడడానికి వచ్చారన్నారు. ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా ఇలా టోర్నమెంట్ నిర్వహించడం అభినందించే విషయమన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఎమ్మెల్సీ పాందువ్వ శ్రీను, ప్రభుత్వ విప్ గన్నబాబులు మాట్లాడుతూ ఇంత పెద్ద ఈవెం ట్‌ను భీమవరంలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణరావు మాట్లాడుతూ మెన్, ఉమెన్ విభాగాలలో వాలీబాల్ పోటీలు ఈ నెల 18వ తేదీవరకు జరుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి 14 వాలీబాల్ జట్లు ఈ టోర్నమెంట్‌లో తలపడనున్నాయన్నారు. అనంతరం మంత్రి పత్తిపాటి పుల్లారావు వాలీబాల్ కోర్టును ప్రారంభించి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరాజు, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 12 March 2018
epaper.andhrajyothy.com//c/26954027

# TOP GRADE VOLLEYBALL AT BHIMAVARAM




*Andhra Pradesh Food and Civil Supplies Minister Prathipati Pullarao releasing balloons to mark the inauguration of the 31st Federation Cup Volleyball Championship-2018 at The Cosmopolitan Club courts in Bhimavaram on Sunday. The premier day and night event has attracted the participation of the finest of men and women spikers from across the country. Also seen are Gokaraju Ganga Raju, MP, Pulaparthi Ramanjaneyulu, MLA, Mantena Venkata Satyanarayana Raju, MLC DV Subba Raju, chief organiser and members from The Cosmopolitan Club*

**Photo: Hans**


THE HANS INDIA Mon, 12 March 2018
epaper.thehansindia.com//c/26954251



వాలీబాల్ సర్వీసు చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

# ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

■ 16లో

## పాల్గొంటున్న పలు రాష్ట్రాలకు చెందిన 14 జట్లు

# హోదా పోరుకు.. మేం సైతం

## రేపు ఉద్యోగుల నిరసన దీక్షలు

■ 15లో

# దేశభక్తిని పెంపొందించడానికి క్రీడలు దోహదం

- రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- భీమవరంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

**భీమవరం:** దేశభక్తిని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్–2018 పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి గుర్తింపు క్రీడల వల్లే సాధ్యమన్నారు. అందుకే క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి



భీమవరంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి పుల్లారావు

ప్రభుత్వ ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పీజీవీఆర్ నాయుడు(గనబాబు) మాట్లాడుతూ 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలను మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో నిర్వహించడం విశేషమన్నారు. కార్యక్రమంలో నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు), ఎమ్మెల్సీ ఎంవీ సత్యనారాయణరాజు(పాందువ్వ శ్రీను), కాస్మోక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రామరాజు, తటవర్తి కృష్ణబాబు, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ రామావతార్ సింగ్ జక్కర్, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి , అర్జున్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎ.రమణరావు, పోటీల ఆర్గనైజింగ్ అధ్యక్ష, కార్యదర్శులు డీవీ సుబ్బరాజు, జి.సత్యవర్మ పాల్గొన్నారు.

March 12, 2018




# క్రీడా సంబరం ఆరంభం

భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో వాలీబాల్ క్రీడా సంబరం ప్రారంభమైంది. ఎనిమిది రోజులపాటు జరిగే 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం సాయంత్రం మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఎంపీ గోకరాజు గంగరాజు, శాసనసభ్యుడు రామాంజనేయులు, ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

- వివరాలు 16లో

© 2018 all rights reserved

# 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించిన మంత్రి పుల్లారావు (11/03/18)

Posted on 12 Mar, 2018 in General | 0 Comments




**భీమవరం డాట్ కామ్, న్యూస్ డెస్క్ (11/03/18.. 07.00pm)**

దేశంలో మిగిలిన ముఖ్యమంత్రులు కూడా క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తే దేశం గర్వించదగిన క్రీడాకారులు తయారవుతారని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. భీమవరం కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను మంత్రి పుల్లారావు ఆదివారం ప్రారంభించారు. బ్యాడ్మింటన్‌లో అద్వితీయ ప్రతిభ చూపిన పీవీ సింధుకి రూ.2 కోట్లు నగదు బహుమతి ఇవ్వడమే కాకుండా డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. భీమవరం ప్రాంతం హైదరాబాద్ నగరాన్ని తలపిస్తూ ఉంటుందని ప్రశంసించారు. చదువుతో సమానంగా క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ఎంపీ గోకరాజు గంగరాజు, భీమవరం శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు (పాందువ్వ శ్రీను) మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నీలు నిర్వహించడంలో భీమవరం ఎంతో ప్రసిద్ధి చెందిందని అన్నారు. ప్రభుత్వ విప్, వాలీబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీజీవీఆర్ నాయుడు, ఏపీ వాలీబాల్ సంఘ కార్యదర్శి రమణరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఫెడరేషన్ వాలీబాల్ కప్‌ను నిర్వహించడానికి ఎవరూ సాహసం చేయలేదని, అలాంటిది భీమవరం ప్రాంతవాసులు దాన్ని మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనుకోవడం అభినందనీయమని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి అత్యున్నత వాలీబాల్ జట్లు ఈ టోర్నీకి వచ్చాయని వివరించారు. ఫెడరేషన్ కప్ వాలీబాల్ టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యదర్శి జి.సత్యవర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణరాజు, వాలీబాల్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు (డీఎస్), కాస్మో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రామరాజు, తటవర్తి కృష్ణమూర్తి, పద్మనాభరాజు, అప్పలరాజు, కె.సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.






వార్త
WWW.VAARTHA.COM విజయవాడ f: fb.com/vaartha
epaper.vaartha.com 12-3-2018 సోమవారం సంపుటి : 24 సంచిక : 40 పేజీలు:12 వెల : 5.00

# ప్రారంభమైన 31వ జాతీయ ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు

## వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన 14 జట్లు

**భీమవరం టౌన్, మార్చి 11, ప్రభాతవార్త:** దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు రావాలంటే క్రీడలతోనే సాధ్యమని, క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు కేటాయించి ప్రోత్సాహం అందిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం పశ్చిమగోదావరిజిల్లా భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో 31వ జాతీయ ఫెడరేషన్‌కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ - 2018 (మెన్, ఉమెన్) పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పుల్లారావు మాట్లాడుతూ చదువుతో పాటు, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతర్జాతీయంగా క్రీడలలో రాణించిన శ్రీకాంత్, సింధులకు తెలుగుదేశం ప్రభుత్వం రూ. 2 కోట్లు ప్రోత్సాహం అందించి, గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగులుగా నియమించిందని చెప్పారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు) మాట్లాడుతూ గ్రామీణ క్రీడ, సామాన్యుని క్రీడ వాలీబాల్ అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 300 కోట్లు కేటాయించిందన్నారు. ఫెడరేషన్ కప్ భీమవరంలో నిర్వహించడం అభినందనీయమని, ఉమ్మడి



ఆదివారం వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడూ ఫెడరేషన్‌కప్ పోటీలు నిర్వహించలేదన్నారు. క్రీడలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ వేదికగా ఈనెల 18వ తేది వరకూ ఫెడరేషన్‌కప్ (మెన్, ఉమెన్) పోటీలు జరుగుతాయి. జాతీయస్థాయి పురుష, మహిళా క్రీడాకారులు 14 జట్లుగా ఈపోటీల్లో పాల్గొంటాయని టోర్నమెంటు నిర్వహణ కమిటి అధ్యక్షుడు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ తెలిపారు. మెన్స్ విభాగంలో కేరళ, ఇండియన్ రైల్వేస్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, కర్నాటక, హర్యానా, ఇండియన్ యూనివర్శిటీలకు చెందిన జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. ఉమెన్స్ విభాగంలో కేరళ, మహారాష్ట్ర, తమిళ నాడు, ఆంధ్ర, ఇండియన్ రైల్వేస్ జట్లు పాల్గొంటాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జట్టు పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు అర్జునఅవార్డు, ద్రోణా చార్య అవార్డు గ్రహీత, రాష్ట్ర వాలీబాల్ అసోసియే షన్ కార్యదర్శి ఎ.రమణరావు చెప్పారు.

కార్యక్రమంలో నరసాపురం ఎంపి గోకరాజు గంగ రాజు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఎంవి సత్యనారాయణరాజు (పాందువ్వ శ్రీను), వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్య దర్శి రామవతార్ సింగ్ జాఖర్, కాస్మో క్లబ్ గౌరవ అధ్యక్షుడు యు. పద్మనాభరాజు, అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపి రాజు (టొంబేస్వీట్స్), కార్యదర్శి తటవర్తి కృష్ణ బాబు, టోర్నమెంట్ నిర్వహణ కమిటి కార్యదర్శి సత్యవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. నారాయణ రాజు, డియస్ రాజు(డిఎస్), వేగేశ్న రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

వార్త సోమవారం 12 మార్చి 2018
పశ్చిమగోదావరి

# చదువుకు, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి

భీమవరంలో అట్టహాసంగా ప్రారంభమైన 31వ జాతీయ ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు

ఆతిధ్యమిస్తున్న భీమవరం కాస్మోక్లబ్

- వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన 14 జట్లు



వాలీబాల్ పోటీల సభలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

భీమవరం టౌన్, మార్చి 11, ప్రభాతవార్త: దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు రావాలంటే క్రీడలతోనే సాధ్యమని, క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు కేటాయించి ప్రోత్సాహం అందిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో 31వ జాతీయ ఫెడరేషన్‌కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ - 2018 (మెన్, ఉమెన్) పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పుల్లారావు మాట్లాడుతూ చదువుకూ, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతర్జాతీయంగా క్రీడలలో



క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పుల్లారావు, ఎంపి గంగరాజు, ఎమ్మెల్యే అంజిబాబు

రాణించిన శ్రీకాంత్, సింధులకు తెలుగుదేశం ప్రభుత్వం రూ. 2 కోట్లు ప్రోత్సాహం అందించి, గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగులుగా నియమించిందని చెప్పారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు) మాట్లాడుతూ గ్రామీణ క్రీడ, సామాన్యుని క్రీడ వాలీబాల్ అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 300 కోట్లు కేటాయించిందన్నారు. ఫెడరేషన్

■ మిగతా 2లో

# Haryana has the measure of AP

FED CUP VOLLEYBALL

A. JOSEPH ANTONY
BHIMAVARAM

Andhra Pradesh flattered to deceive, started out strongly but then caved in to Haryana 25-21, 25-19, 25-21 in their men's Group B match of the Federation Cup volleyball tournament at the flood-lit Cosmopolitan Club court here on Sunday.

The home side advanced through assists and block assists in the opening set. Punching holes in the Haryana half at regular intervals, it was always ahead, even if it was at times by a solitary point. Its multiple' block warded off threats time and again.

The visiting side drew level at 18 and thereon turned the tables on the host. It was Haryana that held back its punches, preferring placements instead to attacking hits. By the business end of the set, the northern team had well and truly moved into overdrive.

AP's game gradually began to fall apart. Against the aces that Haryana let fly, the local squad served mostly floaters that lacked sting and even went wayward, just like some of its spiking. Jump serves from the wiry Haryana hitters packed enough power to unnerve the opponents.

Presently the tourists got into the groove. Its attack revolved mostly around two Shubhams – Choudhary and Sayani. In tandem with Aman Kumar, they either unleashed their smashes from the front court or approached the net to pounce on the free balls that AP fed them with.

The errors piled up for the host as it spilt serves and the anticipation they had initially shown in the blocks was no more to be seen. To add to its woes, Shubham Choudhary began pounding the ball from a resilient back line attack. It came as no surprise then that he was adjudged best player of the match.

**The result: Men: Group B:** Haryana bt AP 25-21, 25-19, 25-21.

ప్రజాశక్తి
12
సోమవారం 12 మార్చి 2018



క్రీడలను ప్రారంభిస్తున్న మంత్రి పుల్లారావు

# క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి ప్రత్తిపాటి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ వేస్తూ అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక కాస్మో పాలిటిన్ క్లబ్‌లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతిఒక్కరూ క్రీడలు పట్ల ఆసక్తి కనబరిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని అభినందించారు. ఈ క్రీడల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోకరాజు గంగరాజు, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు.

# 11 నుంచి వాలీబాల్ పోటీలు

## ▸ వివిధ రాష్ట్రాల జట్ల రాక ▸ కాస్మోపాలిటన్ క్లబ్ వేదిక

భీమవరం స్పోర్ట్స్, మార్చి 3 :

భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోవాలీబాల్ చాంపియన్‌షిప్ 2018 నిర్వహిస్తున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదరి రమణరావు తెలిపారు. క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఈ నెల 11 నుంచి 18 వరకు మెన్స్, ఉమెన్స్ విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. మెన్స్ విభాగానికి, కేరళ, ఇండియన్ రైల్వేస్, సర్వీసెస్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, కర్నాటక, హర్యానా, ఇండియన్ యూనివర్సిటీల నుంచి జట్లు, ఉమెన్స్‌లో ఇండియన్ రైల్వేస్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ జట్లు పాల్గొంటాయని తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు మాట్లాడుతూ క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చేందుకే టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నామన్నారు. టోర్నమెంట్‌కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఫెడరేషన్ కప్ భీమవరంలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరి సుబ్బరాజు, కృష్ణబాబు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వర్మ పద్మనాభరాజు, నారాయణరాజు పాల్గొన్నారు.

# భీమవరం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు

**భీమవరం , ప్రభ న్యూస్ :** భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్‌లో ఈ నెల 11 నుండి 18 వరకు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయనీ క్లబ్ అధ్యక్షులు గోకరాజు రామరాజు (రామం) తెలిపారు. క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో గానీ ప్రస్తుత మన రాష్ట్రంలో ఇంత వరకు ఎక్కడా జరగలేదనీ, మొట్టమొదటిగా భీమవరం లో జరుగుతున్నా యన్నారు.ఈ పోటీలకు మొత్తం 14 జట్టులు పాల్గొటున్నారు.పురుషుల, మహిళా ల విభాగాల్లో ఈ పోటీలు జరుగుయాన్నారు. ఈ పోటీలకు కావలసిన అన్ని ఏర్పాట్లులను క్లబ్ ఇప్పటికే పూర్తి చేసిందన్నారు.




క్లబ్ కార్యదర్శి కృష్ణబాబు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పాల్గోన్న జట్లు ఈ పోటీల్లో పాల్గోంటాయన్నారు. ఇప్పటికే అనేక క్లబ్‌లో అనేక విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలను ఘనంగా నిర్వహించామన్నారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ నాయకులు రమణరావు, ఎన్ నారాయణరాజు, సుబ్బారాజు, వర్మ, డివిస్ రాజు, పద్మారాజు మాట్లాడుతూ ఈ పోటీలను మంత్రి కొల్లి రవీంద్ర,ఎంపీలు గోకరాజు గంగరాజు,తోట సీతారామ లక్ష్మీ,ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదగా ప్రారంభిస్తారనీ తెలిపారు.

# భీమవరంలో ఫెడరేషన్‌కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు

భీమవరం,ప్రభ న్యూస్ : భీమవరంలోని మార్చి 11వ తేదీ నుంచి 18వ తేదీ 31వఫెడరేషన్‌కప్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పిజివిఆర్.నాయుడు శనివారం నాడు ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకంగ ఈ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ అసోసియేషన్, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ వాలీబాల్ చాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో పట్టణంలోని కాస్మో స్పోర్ట్స్ ట్రస్ట్, క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఫిబ్రవరి మాసంలో కేరళ రాష్ట్రంలో జరిగే సీనియర్ నేషన్ వాలీబాల్ చాంపియన్‌పిష్ పోటీల్లో గెలుపొందిన వారిని, అక్కడ అర్హులైన వారిని ఎంపిక చేసి భీమవరంలో జరిగే ఈ మెన్, ఉమెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత కల్పిస్తామన్నారు.

# కాస్మో క్లబ్ లో 11 నుంచి 18 వరకు వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు (03/03/18)

Posted on 03 Mar, 2018 in General | 0 Comments




***భీమవరం డాట్ కామ్, న్యూస్ డెస్క్ (03/03/18.. 04.30pm)***

భీమవరం కాస్మో క్లబ్ లో ఈనెల 11వ తేదీ 18వ తేదీ వరకు వాలీబాల్ పెడరెషన్ అఫ్ ఇండియన్ వారి 31వ పెడరెషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ -18 పోటీలను నిర్వహిస్తున్నట్లు కాస్మో క్లబ్ అధ్యక్షులు గోకరాజు రామరాజు తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 టీమ్స్ ఈ పోటీల్లో పాల్గొంటాయని, 9 మేన్స్ టీమ్స్, 5 గర్ల్స్ టీమ్స్ పాల్గొంటాయనీ, బాయ్స్ లో .. కేరళ, ఇండియన్ రైల్వేస్, సర్వేసెస్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, కర్ణాటక, హర్యానా, ఇండియన్ యూనివర్శిటీ టీమ్స్, గర్ల్స్ లో ఇండియన్ రైల్వేస్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ టీమ్స్ పాల్గొంటాయని తెలిపారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు రమణారావు మాట్లాడుతూ ప్రతిరోజు 4 మ్యాచ్ లు జరుగుతాయని, ఇందులోనే 8 టీమ్స్ లో ఏప్రియల్ లో జరిగే భోపాల్ లో జరిగే నేషనల్ టీమ్స్ కు ఎంపికైయ్యారని తెలిపారు. క్లబ్ కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు మాట్లాడుతూ 11న జరిగే ప్రారంభ సభకు హోంమంత్రి చినరాజప్ప, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీలు గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పివి సుబ్బారావు, వర్మ, రామభద్రిరాజు, పొత్తూరి బాపిరాజు, నారాయణరాజు, డీఎస్ రాజు, వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి జాతీయస్థాయి వాలీబాల్ టోర్నీ

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరంలో మార్చి 11 నుంచి 18వ తేదీ వరకు 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నట్లు వాలీబాల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.రమణరావు తెలిపారు. భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో కాస్మో క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజుతో కలిసి టోర్నీ వివరాలను వెల్లడించారు. పురుషులు, మహిళల విభాగాల్లో జరగనున్న ఈ టోర్నీలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 14 జట్లు పాల్గొంటాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం ప్రోత్సాహంతో పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ సంఘం ఈ టోర్నీని నిర్వహిస్తుందని వివరించారు. కాస్మో క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు మాట్లాడుతూ టోర్నీకి క్లబ్ ప్రాయోజికకర్తగా వ్యవహరిస్తుందని, అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో టోర్నీ భీమవరంలో జరగడం ఇదే మొదటిసారి అని అన్నారు. పురుషుల విభాగంలో కేరళ, ఇండియన్ రైల్వేస్, సర్వీసెస్, తమిళనాడు, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, హరియాణా, ఇండియన్ యూనివర్సిటీస్ జట్లు పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. మహిళల విభాగంలో ఇండియన్ రైల్వేస్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ జట్లు పాల్గొంటాయని వివరించారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో వాలీబాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్మ, కార్యదర్శి నారాయణరాజు, ఉపాధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు(డీఎస్), కాస్మో క్లబ్ కార్యదర్శి తటవర్తి కృష్ణమూర్తి, రామభద్రిరాజు, రామకృష్ణంరాజు, బాపిరాజు, పద్మనాభరాజు పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్ వివరాలు వెల్లడిస్తున్న గోకరాజు రామరాజు



## వాలీబాల్ టోర్నీకి ఏర్పాట్లు

# నేటి నుంచి వాలీబాల్ టోర్నీ

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరం కాస్మో పాలిటన్ ఆవరణలో ఆది వారం నుంచి 18వ తేదీ వరకూ జరగనున్న 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ టోర్నీకి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ టోర్నీలో మొత్తం 14 జట్లు పాల్గొంటున్నట్లు వాలీబాల్ జిల్లా సంఘం ప్రతినిధులు దాట్ల శ్రీనివాస రాజు(డీఎస్), నారాయణరాజు శనివారం తెలిపారు. రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 11 గంటల వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# మార్చి 11 నుంచి వాలీబాల్ పోటీలు

**వంశీకృష్ణానగర్ (భీమవరం పట్టణం), న్యూస్ టుడే:** భీమవరం పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో మార్చి 11 నుంచి 18 వరకు వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీజీఆర్ నాయుడు, ఎ.వి రమణరావు తెలిపారు. కాస్మోపాలిటన్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సమావేశంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ వర్మ, కార్యదర్శి జి.నారాయణరాజు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు యు.పద్మనాభరాజు, టి.కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి జాతీయస్థాయి వాలీబాల్ టోర్నీ

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరంలో మార్చి 11 నుంచి 18వ తేదీ వరకు 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నట్లు వాలీబాల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. రమణరావు తెలిపారు. భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో కాస్మో క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజుతో కలిసి టోర్నీ వివరాలను వెల్లడించారు. పురుషులు, మహిళల విభాగాల్లో జరగనున్న ఈ టోర్నీలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 14 జట్లు పాల్గొంటాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం ప్రోత్సాహంతో పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ సంఘం ఈ టోర్నీని నిర్వహిస్తుందని వివరించారు. కాస్మో క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు మాట్లాడుతూ టోర్నీకి క్లబ్ ప్రాయోజికకర్తగా వ్యవహరిస్తుందని, అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. టోర్నీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో టోర్నీ భీమవరంలో జరగడం ఇదే మొదటిసారి అని అన్నారు. పురుషుల విభాగంలో కేరళ, ఇండియన్ రైల్వేస్, సర్వీసెస్, తమిళనాడు, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, హరియాణా, ఇండియన్ యూనివర్సిటీస్ జట్లు పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. మహిళల విభాగంలో ఇండియన్ రైల్వేస్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ జట్లు పాల్గొంటాయని వివరించారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో వాలీబాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్మ, కార్యదర్శి నారాయణరాజు, ఉపాధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు(డీఎస్), కాస్మో క్లబ్ కార్యదర్శి తటవర్తి కృష్ణమూర్తి, రామభద్రిరాజు, రామకృష్ణంరాజు, బాపిరాజు, పద్మనాభరాజు పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్ వివరాలు వెల్లడిస్తున్న గోకరాజు రామరాజు

# Throwball silver for Telangana

**Hyderabad:** It was silver finish for both Telangana State men and women in the 13th South Zone National Throwball Championship conducted at Maddur, Bangalore. Results: Final: Boys: Karnataka bt Telangana 25-21, 25-23; Girls: Karnataka bt Telangana 25-20, 25-22.

# Fed Cup volleyball at Bhimavaram

**Bhimavaram:** It goes without saying that 'The Cosmopolitan Club' at Bhimavaram is the most happening venue for several disciplines. Having earned plaudits for their organisational acumen while conducting national championship, Cosmo Sports Trust has landed up with an envious volleyball tournament. According to T Krishna Babu, Secretary of the Club, they have been allotted the 31st Federation Cup Volleyball Championship for Men & Women. To be held from March 11 to 18, the quarterfinalists in the 66th Senior National (men) Volleyball Championship at Kerala while the ninth team in the draw will be the champion All India University team. The women contestants will be the semifinalists in the 66th senior National Volleyball Championship.

# TGV-BABL to touch Vijayawada today

**Vijayawada:** Amaravathi Acers and Guntur Club Pioneers will open the 'B' Pool Season II campaign of TGV Bharath Andhra Badminton League at Vijayawada Club, Tadepally, at 6pm here on Tuesday. The other franchise in the Pool is LKSA Prakasam Bulls. The latter's showdown with Amaravathi Acers will be held a day later in Ongole. According to Punnaiah Choudary K CH, Secretary (E), BAI, the response to the Pool 'A' matches in Visakhapatnam and Vizianagram was overwhelming, both in terms of quality competition and spectator turnout. Meanwhile, the League semifinals will be held at AC Subbareddy Indoor Stadium in Nellore on Friday while the finals will be at Kurnool on Sunday. Being conducted at an estimated cost of Rs one crore, the event carries prize-money of Rs ten lakh. Choudary said that TGV family of Kurnool headed by TGV Bharath is the title sponsor.

THE HANS INDIA
Tue, 23 January 2018
epaper.thehansindia.com//c/25636292

# *Fed Cup volleyball at Bhimavaram from today*

OUR BUREAU

**Bhimavaram:** The volleyball courts at The Cosmopolitan Club here have been spruced up for the mega event that gets underway on Sunday.



Ranking foremost in domestic importance, and an event that is looked forward to by men and women spikers, the stage is all set for the commencement of the Federation Cup Volleyball Championship for men and women. To be held till March 18, the event is being hosted by the West Godavari District Volleyball Association, under the auspices of Volleyball Federation of India and Andhra Pradesh Volleyball Association.

Nine men and five women teams, including host State Andhra Pradesh, will vie for honours in the coveted tournament, according to the Organising Committee members.

Given the importance of the championship, matches will be held under floodlights till 11pm.

**Participating teams: Men-Group 'A':** Kerala, Tamil Nadu, Punjab and Karnataka; **Group 'B':** Railways, Services, Haryana, Indian U City, Andhra Pradesh; **Women:** Railways, Kerala, Tamil Nadu, Maharashtra, Andhra Pradesh.

THE HANS INDIA Sun, 11 March 2018
epaper.thehansindia.com//c/26930918

# Kerala men will look to reassert supremacy

A. JOSEPH ANTONY
BHIMAVARAM

Rising temperatures are unlikely to deter die-hard sports fans of Cosmopolitan Club, Bhimavaram, when it hosts the Federation Cup volleyball championships for men and women from March 11 to 18.

Nine men's and five women's teams will be in the fray for the eight-day meet organised by the West Godavari District Volleyball Association under the aegis of the Volleyball Federation of India (VFI) and the Andhra Pradesh Volleyball Association (AP-VA).

The tournament will be played on a round-robin format, the top four teams qualifying for the knockout semifinals.

**The teams:**

**Men:** Kerala, Indian Railways, Services, Tamil Nadu, Andhra Pradesh, Punjab, Karnataka, Haryana, Indian Universities.

**Women:** Indian Railways, Maharashtra, Kerala, Tamil Nadu, Andhra Pradesh.

## Volleyball tourney

**BHIMAVARAM:** Bhimavaram's Cosmopolitan Club will host the 31st Federation Cup volleyball championship for men and women from March 11 to 18. The event is organised by Cosmo Sports Trust with the support of Andhra Pradesh Volleyball Association & West Godavari Volleyball Association.

# 11 నుంచి ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు

భీమవరం: వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో భీమవరం కాస్మో పాలిటిన్‌క్లబ్ ఆవరణలో ఈనెల 11 నుంచి 18వ తేదీ వరకు 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్–2018 పోటీలు నిర్వహించనున్నట్టు వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.రమణరావు తెలిపారు. శనివారం కాస్మోపాలిటన్ క్లబ్‌లో అధ్యక్షుడు గోకరాజు రామరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జాతీయస్థాయిలో పురుషులు, మహిళల విభాగాల్లో 14 జట్లు పాల్గొంటాయన్నారు. పురుషుల విభాగంలో కేరళ, ఇండియన్ రైల్వేస్, సర్వీస్, తమిళ




వివరాలు వెల్లడిస్తున్న అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణరావు

నాడు, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, కర్నాటక, హర్యానా, ఇండియన్ యూనివర్సిటీస్ జట్లు, మహిళల విభాగంలో ఇండియన్ రైల్వేస్, కేరళ, మ హారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ జట్లు పాల్గొం టాయని చెప్పారు. 8 రోజుల పాటు నిర్వహించే పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు కాస్మోపాలిటన్ క్లబ్ వస తి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. పో టీల ఆర్గనైజింగ్ కార్యదర్శి జీవీ సుబ్బరాజు మాట్లాడు తూ పట్టణానికి చెందిన పలువురు దాతలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కార్పొరేట్ దిగ్గజాల సహకారంతో పోటీలను నిర్వహించగలుగుతున్నామన్నారు. కోర్టుల తయారీ, గ్యాలరీలు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. క్లబ్ కార్యదర్శి టి.కృష్ణబాబు, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వర్మ, జిల్లా కార్యదర్శి జి.నారాయణరాజు, రామభద్రిరాజు, పద్మనాభరాజు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి



**భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో**
**జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు సిద్ధం చేసిన కోర్టు**

భీమవరం : వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్–2018 పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 11 నుంచి 18 వరకు నిర్వహించే పోటీల్లో జాతీయ స్థాయి పురుషులు, మహిళల 14 జట్లు పాల్గొంటాయి. పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్రమంత్రులు కొల్లు పార్థసారధి, పితాని సత్యనారాయణ, కేఎస్ జవహర్, ఎంపీలు తోట సీతారామలక్ష్మి, గోకరాజు గంగరాజు, భీమవరం, ఉండి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, వేటుకూరి వెంకటశివరామరాజు హాజరవుతారని పోటీల ఆర్గనైజింగ్ అధ్యక్ష, కార్యదర్శులు డీవీ సుబ్బరాజు, జి.సత్యవర్మ, జి.నారాయణరాజు చెప్పారు.

సాక్షి
పశ్చిమగోదావరి
Sun, 11 March 2018
epaper.sakshi.com//c/26930758

# మార్చిలో ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్

**ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు భీమవరం వేదిక**

భీమవరం:

31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ చాంపియన్ షిప్–2018 పోటీలు మార్చి నుంచి వారంపాటు భీమవరం కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో నిర్వహించనున్నట్టు వాలీబాల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పీవీజీఆర్ నాయుడు చెప్పారు. క్లబ్‌లో వారు శనివారం విలేకర్లతో మాట్లాడారు. వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా



సమావేశంలో మాట్లాడుతున్న వాలీబాల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాయుడు

ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ ఫెడరేషన్ సహకారంతో పోటీలు నిర్వహించనున్నామని వివరించారు. ఈ నెల 21 నుంచి కేరళలో మహిళలు, పురుషులకు 8 రోజులపాటు నిర్వహించే క్వాలిఫైడ్ క్వార్టర్ ఫైనల్స్‌లో విజేతలు భీమవరంలో జరిగే పోటీలకు అర్హులన్నారు. కేరళలో జరిగే పోటీల్లో పురుషులు టీమ్‌లు 8, మహిళల టీమ్‌లు 4 పాల్గొంటున్నాయని నాయుడు చెప్పారు. జిల్లాలో 100 మంది వరకు ప్రసిద్ధి చెందిన వాలీబాల్ క్రీడాకారులున్నారని తెలిపారు. భీమవరానికి చెందిన అనేక మంది వాలీబాల్ క్రీడాకారులు వివిధ ప్రాంతాల్లో ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారని వివరించారు. ఫెడరేషన్ కప్ పోటీలు భీమవరంలో నిర్వహించడం వల్ల జాతీయ స్థాయిలో పట్టణానికి పేరుప్రఖ్యాతులు వస్తాయన్నారు. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఏవీ రమణారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీఎస్ వర్మ, జి.నారాయణరాజు, క్లబ్ ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు, కార్యదర్శి టి.కృష్ణబాబు పాల్గొన్నారు.

సాక్షి Sun, 14 January 2018
epaper.sakshi.com//c/25407233

వార్త ఆదివారం 14 జనవరి 2018
పశ్చిమగోదావరి

# కాస్మోక్లబ్‌లో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు




**భీమవరం టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:**
ప్రతిష్టాత్మక క్రీడా పోటీలను నిర్వహించడం, ఆతిధ్యం ఇవ్వడంలో భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ మరోసారి ప్రత్యేకతను చాటుకోనుంది. జాతీయ స్థాయి వాలీబాల్ ఫెడరేషన్ కప్ ఛాంపియన్‌షిప్ పోటీలను క్లబ్‌లో మార్చి 11వ తేది నుండి 18 వ తేది వరకూ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పిజివిఆర్ నాయుడు (గన్నాబాబు) ప్రకటించారు. శనివారం క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పశ్చిమ గోదావరిజిల్లా వాలీబాల్ అసోసియేషన్, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో 8 పురుషుల జట్లు, 4 మహిళల జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ పోటీలలో రాణించినవారు జాతీయ జట్టులో స్థానం పొందే అవకాశం వుందన్నారు. కేరళలో ఫిబ్రవరిలో జరిగే జాతీయ వాలీబాల ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన, ద్వితీయ స్థానం పొందిన జట్లు ఇక్కడ పోటీలలో పాల్గొంటాయని వివరించారు. సమావేశంలో అర్జున అవార్డు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎవి రమణరావు, క్లబ్ ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు, క్లబ్ కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాస్మోలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ పోటీలు

**11 నుండి 18వ తేది వరకూ జరిగే పోటీలకు 14 జాతీయస్థాయి జట్లు**
**ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్న కాస్మో పాలిటన్ క్లబ్**




**భీమవరం టౌన్, మార్చి 3, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి క్రీడాపోటీలను నిర్వహించడం, ఆతిథ్యమివ్వడంలో విశేష కీర్తిని సొంతం చేసుకున్న భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ మరో ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీలకు వేదిక కానుంది. వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో 31వ ఫెడరేషన్ కప్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ - 2018 పోటీలు కాస్మో క్లబ్‌లో నిర్వహించనున్నారు. శనివారం కాస్మో క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి, అర్జున్ అవార్డు గ్రహీత, ఎ. రమణరావు టోర్నమెంటు వివరాలు వెల్లడించారు. ఈనెల 11 నుండి 18వ తేది వరకూ 31వ ఫెడరేషన్ కప్ పోటీలు (మెన్, ఉమెన్) జరుగుతాయన్నారు. జాతీయ స్థాయి పురుష, మహిళా క్రీడాకారులు 14 జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. పురుషుల విభాగంలో కేరళ, ఇండియన్ రైల్వేస్, తమిళనాడు, అంధ్రప్రదేశ్, పంజాబ్, కర్నాటక, హర్యానా, ఇండియన్ యూనివర్శిటీల జట్లు పాల్గొంటాయన్నారు. మహిళా విభాగంలో కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్ర, ఇండియన్ రైల్వేస్ జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఇటీవల కేరళలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో అర్హత సాధించిన జట్లు మాత్రమే ఫెడరేషన్ కప్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. రాష్ట్రానికి చెందిన క్రీడాకారులకు ఈపోటీలలో పాల్గొనే అవకాశం కల్పించారని చెప్పారు. కాస్మోక్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు మాట్లాడుతూ క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. టోర్నమెంటు నిర్వహణ కమిటి అధ్యక్షుడు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ పోటీల నిర్వహణకు క్లబ్ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. క్రీడాకారులకు సదుపాయాల కల్పనకు, ప్రేక్షకులుకు గ్యాలరీల ఏర్పాటు, అతిథుల వాహనాల పార్కింగుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో క్లబ్ కార్యదర్శి టి. కృష్ణబాబు మాట్లాడుతూ 11వ తేదిన ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపిలు గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ఉపాధ్యక్షుడు పొత్తూరి బాపిరాజు (బోంబేస్వీట్స్), సంయుక్త కార్యదర్శి ఎ.పద్మరాజు, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జిఎస్ వర్మ, కార్యదర్శి నారాయణరాజు, సిహెచ్ రామభద్రరాజు, డియస్ రాజు (డిఎస్), ఎ. శ్రీధర్, గాదిరాజు పవన్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఉచితంగా మందులు అందజేస్తామని తెలియజేసారు. గ్రహణం మొర్రి ఉండి ఆరు సంవత్సరాలు పైబడినవారు పరీక్షలు చేయించుకోవచ్చునని తెలిపారు.

# భీమవరంలో ఫెడరేషన్‌కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు




**భీమవరం,జనవరి13 (వశిష్మ టుడే):** భీమవరంలోని మార్చి 11వ తేదీ నుంచి 18వ తేదీ 31వ ఫెడరేషన్ కప్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పిజివిఆర్.నాయుడు శనివారం నాడు ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకంగ ఈ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ అసోసియేషన్, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ వాలీబాల్ చాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో పట్టణంలోని కాస్మో స్పోర్ట్స్ ట్రస్ట్, క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఫిబ్రవరి మాసంలో కేరళ రాష్ట్రంలో జరిగే సీనియర్ నేషన్ వాలీబాల్ చాంపియన్‌పిష్ పోటీల్లో గెలుపొందిన వారిని, అక్కడ అర్హులైన వారిని ఎంపిక చేసి భీమవరంలో జరిగే ఈ మెన్, ఉమెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత కల్పిస్తామన్నారు.

13-01-2018, శనివారం

వశిష్ఠ

టుడే

మూవీ రివ్యూ

ఆలోచిం

# వాలీబాల్ ఛాంపియన్‌షిప్

**భీమవరం, మార్చి03(వశిష్ఠటుడే):** భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్‌లో ఈ నెల 11 నుండి 18వ తేది వరకు 31వ ఫెడరేషన్ కప్ వాలిబాల్ ఛాంపియన్ షిప్ 2018 మెన్ అండ్ ఉమాన్ జరగనున్నట్లు స్టేట్ వాలిబాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎ. రమణరావు తెలిపారు. శనివారం క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఛాంపియన్ షిప్‌కు దేశవ్యాప్తంగా 14 టీమ్‌లు వస్తున్నట్లు తెలిపారు. 11వ తేది సాయంత్రం నాలుగు గంటలకు ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రి కొల్లు రవీంద్రనాథ్,ఎంపిలు గోకరాజు గంగరాజు, తోటసీతారామలక్ష్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభిస్తారు. వాలీబాల్ అభిమానులు ఈ పోటీలను వీక్షించడానికి ఉచిత సౌకర్యం కల్పించమని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాట్లను సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు డియస్ వర్మ, జిల్లా సెక్రటరీ నారాయణరాజు,కాస్మోపాలిటిన్ క్లబ్ అధ్యక్షులు గోకరాజు రామరాజు, క్లబ్ సెక్రటరీ టి. కృష్ణబాబు, క్లబ్ జాయింట్ సెక్రటరీ ఎ. పద్మరాజు, డి.యస్‌రాజు, ఎ. సారథి, గాదిరాజు పవన్, డియన్‌ఆర్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ రామభద్రరాజు తదితరులు పాల్గొన్నారు.